



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
నవంబరు 28, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-


## రైతు బంధు అపేశారు

- కాంగ్రెస్ వాళ్లను ఓటుతో పోటు పోడవాలి
- కాంగ్రెస్‌వాళ్లే రైతుబంధు ఆపారు.. సిగ్గుందా?
- పార్టీల చరిత్ర చూసి ఓటు వేయ్యాలి
- బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పెన్షన్ రూ.5వేలు వరకు ఇస్తాం.
- 'ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలాంటి వారో అన్నీ చూసి ఓటు వేయాలి
- కాంగ్రెస్‌లో కూడా రైతుబంధు తీసుకున్న నేతలు, కార్యకర్తలు ఉన్నారు
- రైతుబంధు ఆపేస్తే కాంగ్రెస్ వాళ్లకు కూడా నష్టమే.
- చిన్న ఉద్యోగస్తులకు కూడా 30 శాతం జీతాలు పెంచాం..



షాద్‌నగర్/సంగారెడ్డి/ఆంథోల్

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతోమంది రైతు బంధు పొందుతున్నారని.. దాన్ని ఆపడానికి వారికి సిగ్గు, మానం ఏమైనా ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేతలు గత నెలలో ఫిర్యాదు చేశారని కేసీఆర్ తెలిపారు. ఇది ఎప్పుడూ జరిగే తంతు అని తాను రిక్వెస్ట్ చేస్తే.. ఈనెల 28న రైతుబంధు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం ఒప్పుకుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మరోసారి ఫిర్యాదు చేయడంతో.. రైతుబంధును కేంద్ర ఎన్నికల సంఘం మళ్లీ ఆపేసిందని ఆరోపించారు.రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే ఓటును వివేకంతో వేయాలని సీఎం కేసీఆర్ ఓటర్లకు సూచించారు. -మిగతా3లో



## 15 వేలు ఇస్తాం

- రైతుబంధుకు బ్రేక్.. రేవంత్ ఆసక్తికర కామెంట్స్
- రైతుబంధుకు ఈసీ బ్రేక్ ఇవ్వడంతో బీఆర్ఎస్ బిగ్ షాక్ తగిలినట్లు అయ్యింది.
- ఎన్నికల సందర్భంగా రైతుబంధుతో ఓట్లు దండుకోవాలని వేసిన ప్లాన్‌కు బ్రేక్ పడింది
- నిజంగా రైతులకు మేలు జరగాలన్న ఉద్దేశం మామా - అల్లుళ్లకు లేదు
- ఈ ద్రోహులను ఇంటికి పంపితే తప్ప రైతులకు న్యాయం జరగదు
- రాష్ట్రంలో రైతులు ఆందోళన చెందవద్దు
- పది రోజుల్లో కాంగ్రెస్ రాగానే రూ.15 వేల రైతు భరోసా

హైదరాబాద్

'రైతుబంధు' నిధుల విడుదలకు ఈసీ అనుమతి వెనక్కు తీసుకున్న నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. ఈసీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ట్వీట్ చేశారు. రైతుబంధుతో ఓట్లు దండుకోవాలన్న దురాశ, ఆత్రుత, అహంకారం తప్ప నిజంగా రైతులకు మేలు చేయాలని ఉద్దేశం మామ, అల్లుళ్లకు లేదు. మంత్రి హరీష్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతి వెనక్కు తీసుకుంటున్నట్లు ఈసీ ఆదేశాలివ్వడం దీనికి నిదర్శనం. కాగా, రేవంత్ ట్విట్టర్ వేదికగా..'రైతుబంధుతో ఓట్లు దండుకోవాలన్న దురాశ, ఆత్రుత, అహంకారం తప్ప, నిజంగా రైతులకు మేలు జరగాలన్న ఉద్దేశం మామా - అల్లుళ్లకు లేదు. హరీశ్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకుంటున్నట్లు ఈసీ ఆదేశాలు ఇవ్వడం దీనికి నిదర్శనం. ఈ ద్రోహులను ఇంటికి పంపితే తప్ప రైతులకు న్యాయం జరగదు. రాష్ట్రంలో రైతులు ఆందోళన చెందవద్దు. పది రోజుల్లో కాంగ్రెస్ రాగానే రూ.15 వేల రైతు భరోసా

## రైతు బంధుకు ఈసీ బ్రేక్

- ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ఈ నెల 28లోపు రైతుబంధు పంపిణీ చేసేందుకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి
- ఈ క్రమంలో రైతుబంధు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించారంటూ తాజాగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు ఈసీ వెల్లడి




## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్



- అర్ధరాత్రి రైతులను గోస పెట్టిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు
- కాంగ్రెస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకోలేదు
- కాంగ్రెస్ హయాంలో నకిలీ విత్తనాలతో ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు
- కాంగ్రెస్ హయాంలో పెండింగ్ ప్రాజెక్టులుగా పేర్లు మారిపోయాయి
- కాంగ్రెస్ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా రైతు వ్యతిరేక పార్టీనే
- రైతుబంధు ఇవ్వవద్దని కాంగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు
- రైతుబంధును ఎన్ని రోజులు ఆపుతారు
- వచ్చే నెల మూడో తేదీ తర్వాత మళ్లీ గెలిచేది మేమే.. అప్పుడ రైతుబంధు ఇస్తామని స్పష్టం

హైదరాబాద్/జహీరాబాద్

కాంగ్రెస్ పాలన అంతా చీకటిమయమేనని మంత్రి హరీష్ రావు అన్నారు. కరెంట్ కష్టాలు, నీటి కష్టాలను ప్రజలు ఏనాడూ మర్చిపోలేదని చెప్పారు. అర్ధరాత్రి రైతులను గోస పెట్టిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకోలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో నకిలీ విత్తనాలతో ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పెండింగ్ ప్రాజెక్టులుగా పేర్లు మారిపోయాయని ధ్వజమెత్తారు. వ్యవసాయం దండగ అంటున్న




## భారతీయులకు గుడ్‌న్యూస్

- అ దేశానికి వెళ్లాలంటే నో 'వీసా'
- తాజాగా మలేషియా ప్రభుత్వం భారతీయులకు శుభవార్త
- వీసా లేకుండా 30 రోజుల పాటు తమ దేశంలో ఉండొచ్చు
- ఈ అవకాశాన్ని భారతీయులతో పాటు చైనా దేశస్తులకు కూడా కల్పిస్తున్నాం
- మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం వెల్లడి

## తెలంగాణ అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యం

- పోలింగ్ రోజు ప్రజలు కేసీఆర్‌కు సినిమా చూపిస్తారు: మోదీ
- కరీంనగర్ షోడశమహాజనపదాల్లో ఒకటిగా ఉండేది
- తెలంగాణలో కేసీఆర్ పని అయిపోయిందని చెప్పారు
- తెలంగాణలో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుంది
- బీజేపీ ప్రభుత్వంలో బీసీ సామాజిక వర్గానికి చెందినవారే సీఎం అవుతారు
- కేసీఆర్ కలుద్దామన్నా... నేను కాదన్నా
- అణగారిన వర్గాలకు సంక్షేమం అందిస్తుంది బీజేపీనే
- బీఆర్ఎస్‌ను దరిదాపుల్లోకి కూడా రానివ్వం.. ఇది బీజేపీ గ్యారంటీ
- తెలంగాణలో బీజేపీ కొత్త చరిత్ర లిఖించబోతుందని
- తెలంగాణకు ఫాంహౌజ్ సీఎం అవసరం లేదు
- తెలంగాణను కేసీఆర్ మూఢనమ్మకాల రాష్ట్రంగా మార్చారు



కరీంనగర్/అదిలాబాద్/మహబూబాబాద్:

కేసీఆర్ నన్ను బీజేపీతో కలిసి పని చేసేందుకు వచ్చాడు.. కానీ తెలంగాణా ప్రజల అభిస్తాం మేరకు నేను కేసీఆర్ తో కలవలేదని ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్తీక పౌర్ణమి శుభకాశాలు చెప్పి కురవి వీర భద్ర స్వామికి నమస్కారం చెప్పిన స్పీచ్ ప్రారంభించారు. తెలంగాణాను కాంగ్రెస్ బీఆర్ఎస్ లు నాశనం చేశాయన్నారు. తెలంగాణాలో మొదటి సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నా నమ్మకం ఉందన్నారు. దీంతో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పటు చేద్దామన్నారు. కేసీఆర్ నన్ను బీజేపీతో కలిసి పని చేసేందుకు వచ్చాడు.. కానీ తెలంగాణా ప్రజల అభిస్తాం మేరకు

## శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదలకు కారణమిదే

- శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదలకు పలు వ్యాధికారక కారకాల కలయికే కారణం
- చైనా జాతీయ ఆరోగ్య కమిషన్
- చైనాలో నమోదవుతోన్న న్యూమోనియా కేసుల్లో ఎలాంటి అసాధారణమైన లేదా కొత్త వ్యాధికారకాలను గుర్తించ లేదు
- కోవిడ్ -19 మహమ్మారి సమయం నాటి తీవ్రత లేదు
- ఇన్‌ఫ్లుఎంజా, రైనోవైరస్, అడెనోవైరస్‌లు, మైకోప్లాస్మా న్యుమోనియా వంటి అనేక రకాల వ్యాధికారక కారకాల వల్ల కేసులు పెరుగుతున్నాయి





## కార్తీకపౌర్ణమి కాంతులు ప్రతి ఒక్కరి కష్టాలను దూరం చేయాలి: మున్సిపల్ చైర్మన్

శంకర్‌పల్లి: నవంబర్ 27: (వార్త మిర్రర్ న్యూస్): కార్తీక పౌర్ణమి కాంతులు ప్రతి ఒక్కరి కష్టాలను దూరం చేయాలని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీ బ్రహ్మ సూత్ర మరకత శివాలయంలో చైర్మన్ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పురోహితులు సాయి శివ, ప్రమోద్.. చైర్మన్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కార్తీక మాసంలో వెలిగించిన దీపాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని చైర్మన్ స్వామివారిని కోరుకున్నాని తెలిపారు. 13 మంది దంపతులు ఆలయ సన్నిధిలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సదానందం గౌడ్ అన్నదాతలకు స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఏ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన మునిసిపల్ చైర్మన్

శంకర్‌పల్లి: నవంబర్ 27: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల మండల కేంద్రంలో సోమవారం ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీఎం కేసీఆర్ హాజరయ్యారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో పాటు శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, జడ్పిటిసిలు గోవిందమ్మ గోపాల్ రెడ్డి, జయమ్మ, ఎంపీపీలు భవాని శ్రీకాంత్, విజయలక్ష్మి రమణారెడ్డి ఉన్నారు. చేవెళ్ల గడ్డపై సిట్టింగ్ ఎమ్మెల్యే యాదయ్య గెలుపు ఖాయమని చైర్మన్ విజయలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.



## కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిలింగేశ్వర స్వామి ని దర్శించుకుని ఏక పూజలు నిర్వహించిన ర్యాకల సంతోష శ్రీనివాస్ దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ త్రిలింగేశ్వర స్వామి టెంపుల్ లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్న తాజ్పూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ దంపతులు తాజ్పూర్ గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయని పరిసరాలను అద్భుతంగా అలంకరించి అన్ని వసతులు సమకూర్చి వేలాదిగా వచ్చే భక్తులకు అనుగుణంగా గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్ గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు త్రిలింగేశ్వర స్వామి వారి దర్శనానికి యాదాద్రి భువనగిరి జిల్లాలోని అనేక గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు త్రిలింగేశ్వర స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు



## కమ్యూనిస్టులం ప్రజలను ఓట్లు అడగలేని పరిస్థితిలో ఉన్నాం మునుగోడులో బిఆర్ఎస్ పార్టీ కే అవకాశం మోగుదాల శంకరయ్య

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధివార్త మిర్రర్ టీవీ ఇంటర్వ్యూలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తో ముఖాముఖిలో సిపిఐ సీనియర్ నాయకులు మోగుదాల శంకరయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టులం ప్రజలను ఓట్లు అడగలేని పరిస్థితిలో ఉన్నామన్నారు గత ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతు ఇచ్చి నేటి ఎన్నికలలో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడంతో ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగలేని పరిస్థితిలో ఉన్నామని తెలిపారు మునుగోడు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే గెలుపు అవకాశాలు ఉన్నాయన్నారు ఉప ఎన్నిక హామీలను నెరవేర్చడం ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం అభివృద్ధి చేయడంతో గెలుపు అవకాశాలు ఉన్నాయన్నారు సిపిఐ పార్టీ కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చిన వామపక్షాల సిపిఐ(ఎం) అభ్యర్థి ఎన్నికల్లో ఉండడంతో పార్టీ ఓట్లు చీల్తాయని అన్నారు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ అభ్యర్థులే గెలిపించుకోవాలని తెలిపారు రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని మునుగోడు లో కూడా బిఆర్ఎస్ కు అవకాశాలు ఉన్నాయనిఅన్నారు సీనియర్ సిపిఐ నేత మోగుదాల శంకరయ్య

## అన్ని దానల కన్న అన్న దానం మిన్న....ఉస్మాన్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 27... అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బీఆర్ఎస్ నాయకులు ఉస్మాన్ పేర్కొన్నారు. బీఎల్ఆర్ బర్త్ డే ను పురస్కరించుకుని ఉస్మాన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధాశ్రమంలో మధ్యాహ్న%శీ% నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ఉస్మాన్ ను ఆశీర్వదించారు. అదేవిధంగా బిఎల్ఆర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనాధ మహిళలతో బీఎల్ఆర్ బర్త్ డే కేక్ ను కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బి ఆర్ ఎస్ ప్రచారం జోరు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ12 వ వార్డ్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ ప్రచారంలో జడల సంతోష,మెండే సుజాత లు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహిస్తూ మహిళ లకు బొట్టు పెట్టి ,కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తి లింగయ్య గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు పబ్బతి సతన్న,ఆవుల ఆనంద్, గఫ్ఫార్, జిట్టా శేఖర్, సైదులు,నీల వేణు,నజీర్, బిక్షం,నర్సింహ చారి,కార్తీక్ ,శ్రీను,నవీన్,మల్లయ్య,ధర్మయ్య లు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ కు హటావో నిరుద్యోగ సమస్య బచావో ఓయూ జేఏసీ చైర్మన్ జంపాల రాజేష్, రంగ సాయి భట్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 27 ...కెసిఆర్ కు హఠావో నిరుద్యోగ సమస్య బచ్చావో అని ఓయూ జెఏసి చైర్మన్ జంపాల రాజేష్, తెలంగాణ నిరుద్యోగ విద్యావంతుల సంక్షేమ సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ సి హెచ్. రంగసాయి భట్, ఓయూ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు జి వినోద రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం యువత కోసం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పడం ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడం వల్ల యువత నిరుత్సాహానికి గురవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆరోపించారు.యువత భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకులు మేధావులు అందరూ కలిసి తెలంగాణ సాధన కోసం కృషి చేశారని వారు గుర్తు చేశారు. నిరుద్యోగ సమస్యను 9 సంవత్సరాలైనా బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని వారు విమర్శించారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని వారు విమర్శించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి మోసం చేసిందని అదేవిధంగా ఎంతోమంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణం బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చేర్చిందని నిరుద్యోగులకు మేలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించారని నిరుద్యోగులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో టి. వెంకట్, మహేష్, శ్రీనివాస్,వీరమల్లు పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గ లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలుపు తథ్యం

### తెలంగాణ ఉద్యమ నేత కర్రె సుదర్శన్



మనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 27కల్వకుర్తి నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ గెలుపు ఖాయమని తెలంగాణ ఉద్యమ నేత కర్రే సుదర్శన్ అన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కోసం తన శాయశక్తులా కృషి చేస్తూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని గెలిపించుకోవాలని.ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో ఇంటింటి ప్రచారం లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి అన్నారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో ప్రజలను మధ్య పెట్టి ఓట్లు దన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూసిందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్ యాదవ్ ని నాలుగోసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన తెలిపారు.



## ఓటర్ స్లిప్పులు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్27:ఉప్పల్ నియోజకవర్గంలో ఓటర్ స్లిప్పులు అందజేయడంలో ముందున్నారు.ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని ఉద్దేశంతో బిఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి నాయకులు, కార్యకర్తలు,అనుచరగణం గత రెండు రోజులుగా ఇంటింటికి ఓటర్ స్లిప్పులను అందజేస్తున్నారు.పూర్తి వివరాలు ఓటర్ స్లిప్ లో ఉండడంతో ఓటరు నేరుగా పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేసే పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలోని పది డివిజన్లో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఓటర్లకు మరింతగా చేరువవుతున్నారు.ప్రతినిత్యం ఏ గల్లీలో చూసిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు దర్శనమిస్తున్నారు.ప్రచారానికి ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉండడంతో డమ్మీ ఈవీఎంల తో ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్నారు.



## మద్యం కాదు మాకు విద్య కావాలి రాజకీయాల్లో మార్పు రావాలి

### స్వతంత్ర అభ్యర్థి కందాడి మణిపాల్ రెడ్డి వినూత్న ప్రచారం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆలేరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు "మద్యం సీసాతో" మెడలో నోట్ల దండతో "చేతిలో పుస్తకంతో" ప్రచారం నిర్వహించారు రాజకీయ ప్రధాన పార్టీలు" డబ్బులు పంచుతూ "మద్యం పంచుతూ అమలు కానీ ప్రకటనలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ప్రధాన పార్టీల మోసాలను ప్రజలకు వినూత్న ప్రచారాలతో తెలుపుతున్నానని తెలిపారు కందాడి మణిపాల్ రెడ్డి ఏ పార్టీ అయినా దమ్ము ధైర్యం ఉంటే "మద్యంతో కాదు "విద్యా హామీతో ప్రజల ముందుకు రావాలని తెలిపారు ప్రజలు గెలిపిస్తే అభివృద్ధి మరిచి గద్దెనెక్కి ఐదు సంవత్సరాలు డబ్బు సంపాదనలో పడతారని ప్రజలను పూర్తిగా మరచి ఎన్నికలు రాగానే అక్రమ సంపాదనలోంచి డబ్బులు పంచుతూ మద్యం పంచుతూ ఎన్నికలకు దిగుతారని ఆవేదన వ్యక్తం చేశారు ఆలేరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి కందాడి మణిపాల్ రెడ్డి నాకు నియోజకవర్గం పట్ల ప్రేమ అభిమానం ఉందని ప్రజలు ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలను కోరారు కందాడి మణిపాల్ రెడ్డి

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియువతి యువకులు ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు ఓటు విలువ తెలుసుకొని ఓటు వేయని నీ నిర్లక్ష్యంతో అవినీతి అక్రమాలకు పాల్పడే నాయకులు ప్రజా ప్రతినిధులుగా అవకాశం వస్తుందని నీతి నిజాయితీతో పని చేసే నాయకున్ని ఎన్నుకొని నీ ఓటు హక్కుతో మీ ప్రాంతాన్ని మీ భవిష్యత్తును చక్కదిద్దే నాయకున్ని మీరే ఎన్నుకోవాలని తెలిపారు బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ మీరు మీ కుటుంబ సభ్యులతో మీ ఫ్రెండ్స్ తో చర్చలు జరిపి ఏ నాయకుడిని ఎన్నుకుంటే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందో మన ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతాయో ఆలోచించి మీ ఓటుని వినియోగించుకోవాలని తెలిపారు బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## మందుల సోమయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి 10,000/- రూపాయల ఆర్థిక సాయం అందజేసిన: అడ్డగూడూరు బిఆర్ఎస్ మండలాధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి

అడ్డగూడూరు నవంబర్ 27( వార్త మిర్రర్ న్యూస్)అడ్డగూడూరు: చౌళ్లరామారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మందుల నాగరాజు తండ్రి క్రీ' శే' మందుల సోమయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన అడ్డగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య పిఎసిఎస్ డైరెక్టర్ లిపోగుల నర్సిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు తోట కృష్ణారెడ్డి ఉపాధ్యక్షుడు తలపాక మహేష్ మూడవ వార్డు సభ్యులు తోట భాస్కర్ రెడ్డి బిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షులు కమ్మంపాటి నరేందర్ గౌడ్ యువజన విభాగం అధ్యక్షుడు తోట నవీన్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మందుల మహేష్ బిఆర్ఎస్ నాయకులు సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి, బాకీ చంటి, మల్లేష్, లింగమల్లు,రాజు, సోమిరెడ్డి, రాములు, స్వామి, నర్సిరెడ్డి, భయ్యాలు, ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అడ్డగూడూరులో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం దక్షిణ గోవా ఎమ్మెల్యే ఉల్లాస్ ప్రచారం

అడ్డగూడూరు నవంబర్ 27( వార్త మిర్రర్ న్యూస్)అడ్డగూడూరు మండల కేంద్రము 58 వ బూతు లో తుంగతుర్తి నియోజకవర్గం అసెంబ్లీ కొకన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య ని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోవా దక్షిణ ఎమ్మెల్యే ఉల్లాస్ పాల్గొని అడ్డగూడూరు పట్టణంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం లో బిజెపి ప్రభంజనం కొనసాగుతుందని అది తెలంగాణలో కూడా ప్రారంభమైందని రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, అడ్డగూడూరు మండల ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి ,ఉపాధ్యక్షులు పూలపల్లి శంకర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు కూరాకుల అరుణ, అడ్డగూడూరు మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు%a% సోషల్ మీడియా బోయిని యాకస్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి తోట యాదగిరి, బూత్ అధ్యక్షులు కూరాకుల యాదగిరి, దేశబోయిన నాగరాజు,తోట ఆంజనేయులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## మోసాలకు, ద్రోహానికి కేరాఫ్ కేటీఆర్ - దాసు సురేష్ ,అధ్యక్షులు , బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి గత పదేళ్ల లో 400 మంది చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నా , సొంత జిల్లా కరీం నగర్ చొప్పదండి లో ఒకేరోజు ముగ్గురు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నా స్పందించని, పరామర్శించని మంత్రి కేటీఆర్ కు ప్రజలు ఎందుకు ఓటేయాలని బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ప్రశ్నించారు. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలలోని మహిళలతో కలిసి దాసు సురేష్ సోమవారం నాడు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. చేనేత శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్.. సిరిసిల్లలోని నేతన్నలను బతుకమ్మ చీరల ముసుగులో మోసం చేసి నకిలీ పట్టు చీరల కాంట్రాక్టులు పక్క రాష్ట్రాల లోని తన చీకటి మిత్రులకు ఇప్పించి వేల కోట్ల వ్యాపార లావాదేవీలలో కమీషన్లు పొందారన్నారు.. ఈ కారణం చేతనే రాష్ట్రంలో చేనేత రంగం కుదేలయ్యితెలంగాణా ఏర్పాటు సమయంలో ఉన్న 400 పై చిలుకు సహకార సంఘాలు నేడు వందకు పరిమితమయ్యాయన్నారునకిలీ చేనేత వస్త్రాలను వ్యాపారాన్ని తమ కార్పొరేట్ మిత్రులకు కామధేనువుగా సృష్టించి నేతన్నల నడ్డివిరిచి నేతన్నల ఆత్మహత్యలకు కారణమయ్యారన్నారు ..ఈ వేల కోట్ల వ్యాపారంలో సినీ ప్రముఖుల ప్రకటనలతో తెలంగాణ ప్రజలను మహిళలను నిండా ముంచారన్నారు ..సహకార సంఘాలకు పదేళ్లుగా ఎన్నికలు నిర్వహిచకుండా పద్మశాలి నాయకత్వాన్ని నిర్వీర్యం చేశాడని కేటీఆర్ పై దాసు సురేష్ విరుచుకుపడ్డారు. సిరిసిల్ల నేతన్నలకు 200 రూపాయల బతుకమ్మ చీరల కాంట్రాక్టులు... పక్క రాష్ట్రంలో నకిలీ చీరలకు వేలకోట్ల రూపాయల కాంట్రాక్టులు ఇచ్చిన చరిత్ర కేటీఆర్ దని ఆరోపించారు. టెస్కో షోరూమ్లను ప్రారంభించాల్సిన మంత్రులు... కార్పోరేట్ షాపింగ్ మాల్స్ ను ప్రారంభిస్తూ చేనేతలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న చేనేతలను ఆదుకోని కేటీఆర్... పక్క రాష్ట్రాల్లో పంజాబ్ హర్యానాలో బాధితుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల అందించడం ఏ విధంగా న్యాయమని ప్రశ్నించారు. షాపింగ్ మాల్స్ మోసాలకు పాల్పడుతుంటే చేనేత మంత్రిగా ఉన్న కేటీఆర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేట్ స్నేహితులకు మేలు చేస్తున్నారని అన్నారు. షాపింగ్ మాల్స్... బాధిత మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతుంటే పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇటీవల



పోచంపల్లి ఇక్కత్ చీరలను పవర్ లూమ్ పై నేసి హ్యాండ్లూమ్ మార్క్ సిల్క్ మార్క్ ను పేర్కొనకుండా నకిలీ చీరను విక్రయించి దేశ ప్రతిష్టను మంటపాలు చేసిన వరంగల్ లోని ఒక ప్రముఖ షాపింగ్ మాల్ పై కేంద్ర ఎంఫోర్సుమెంట్ అధికారులు దాడి చేసి పట్టుకుంటే కేటీఆర్ తన అధికారంతో ఆ సంస్థపై కేసు కాకుండా నివారించి అక్రమానికి పాల్పడ్డారన్నారు .. సదరు యజమానితో కేటీఆర్ వరంగల్ లో ముచ్చటిస్తున్న ఫోటోను మీడియాకు అందజేశారు .. తల్లీ కూతుళ్లను హింసించిన మరో షాపింగ్ మాల్ పై పోక్సో కేసు నమోదైతే కనీసం స్పందిచకుండా తన వ్యాపార రాజకీయ మిత్రులను కేటీఆర్ కాపాడాడన్నారు..ఇలా నకిలీ చేనేత వ్యాపారంలో సంపాదించిన సొమ్మును తమ కార్పొరేట్ మిత్రులతో కలిసి రియల్ ఎస్టేట్ లలో అక్రమ పర్మిషన్లు ఇచ్చి కోసాగించిన దందా వివరాలను మంగళవారం ఉదయం మీడియా కు తెలియజేస్తామని దాసు సురేశ్ తెలిపారు..కేటీఆర్ తన ప్రయోజనాల కోసం చేనేతలను తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. అంతకుముందు చేనేత మహిళలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు దాస సురేష్ పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో చేనేత మహిళలు శ్యామల సుమతి, సింగం సంధ్య, గంజి కోమలి, చెల్లా మాణిక్యం, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, కార్యదర్శి మిర్యాల శ్రీలత, రాష్ట్ర కమిటీ సభ్యులు బలరాం, రాష్ట్ర యువజన కన్వీనర్ మడత కిషోం పాల్గొన్నారు.



## తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ గెలుపుకై ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

అడ్డగూడూరు నవంబర్ 27( వార్త మిర్రర్ న్యూస్)అడ్డగూడూరు: చౌళ్లరామారం గ్రామంలో జంగాల కాలనీలో బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి లిగాదరి కిశోర్ కుమార్ బ్యాలెట్ లో మూడో నెంబర్ కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య పిఏసిఎస్ డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు తోట కృష్ణారెడ్డి మూడవ వార్డు సభ్యులు తోట భాస్కర్ రెడ్డిలి బిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షులు కమ్మంపాటి నరేందర్ గౌడ్ యువజన విభాగం అధ్యక్షుడు తోట నవీన్ కుమార్ బిఆర్ఎస్ నాయకులు సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి, బాకీ చంటి, మల్లేష్, లింగమల్లు,రాజు, సోమిరెడ్డి, రాములు, స్వామి, నర్సిరెడ్డి, భయ్యాలు, ప్రభాకర్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.జై తెలంగాణ జై కెసిఆర్ జై కిశోరన్నకారు గుర్తుకే మన ఓటు



## శివగంగ శివయ్య సాక్షిగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చెస్తాం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కె ఏ అర్

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 27 : రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచన్న లక్ష్మరెడ్డి ప్రచారంలో భాగంగాకాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీలను పవిత్ర కార్తీక మాసం కార్తీక పౌర్ణమినాడు స్థానిక శివాలయం లో ప్రత్యేక పూజలు చేసి బాండ్ పేపర్ పై తన ప్రమాణ పత్రాన్ని మీడియా సమక్షంలో చదివి వినిపించారు,నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి అవినీతికి తావులేకుండా కాంగ్రెస్ అమలుపరుస్తున్న ఆరు గ్యారెంటీలను కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అనే నేను ప్రమాణ పూర్వకంగా శివగంగా శివయ్య సాక్షిగా మహేశ్వరం ప్రజలకు హామీ ఇస్తున్నాను తెలియజేశారు,మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నారు ఈసారి వచ్చేది కాంగ్రెస్సే ప్రతి మారుమూలపల్లెలో మాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చల్ల నరసింహ రెడ్డి,జంగా రెడ్డి ,కృష్ణా నాయక్ ,కాకి ఈశ్వర్ ,అల్లే కుమార్ ,నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## మహేశ్వరం లో బీఆర్ఎస్ కి బిగ్ షాక్. కాంగ్రెస్ లొ చేరిన సింగిల్ విండో చేర్మెన్ సింగిరెడ్డి పెంటారెడ్డి

వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డీసిసిబీ అధ్యక్షులు, ప్రస్తుత బాలాపూర్ బండ్లగూడ కల్న సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి పెంటా రెడ్డి కేఎల్ఆర్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ 6 గ్యారంటీల మీద ప్రజలలో మంచి స్పందన వచ్చిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది కాంగ్రెస్ ద్వారా నే సాధ్యం అని వారు తెలియజేశారు. కే ఎల్ ఆర్ గారు నీతికి , నిజాయితికి మారుపేరని, వారి నాయకత్వం లో పని చేయడం చాలా అనందంగా ఉందని, ప్రజలు కే ఎల్ ఆర్ గారికి ఓటు వేసి గెలిపించడానికి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారని తెలియజేశారు. మహేశ్వరం గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, కేఎల్ఆర్ గారు బంపర్ మెజారిటీతో గెలవబోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ చేర్మెన్ చిగురింత పారిజాత నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## గెలిచిన వెంటనే సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని అభ్యర్థి ఆదం ప్రమాణం

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 27 ....కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే 6 గ్యారంటీలను నియోజకవర్గంలో అమలు చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సీతాఫల్ మండి లోని నామాలగుండు శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయంలో దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. వీటిని అమలు పరిచే క్రమంలో ఎలాంటి కమిషన్ లు తీసుకోకుండా అర్హులందరికీ వర్తింపజేస్తానని ఆలయంలో తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు ఒక్కసారైనా దేవుడి మీద ప్రమాణం చేశారా..? నియోజక వర్గ ప్రజలు ఆలోచన చేయాలి. అవినీతి లేకుండా పథకాలను పారదర్శకంగా అందరికి అందిస్తాను. దేవుడి గుడిలో ప్రమాణం చేసే దమ్ము, దానికి కట్టుబడి ఉండే ధైర్యం ఒక్క ఆదం కుటుంబానికి ఉందన్నారు. నా ప్రమాణాన్ని గుర్తించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్

నాగారం,వార్త మిర్రర్,నవంబర్27:ఓటు వినియోగంపై నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఓటర్లకు అవగాహన కల్పించారు.డమ్మీ ఈవీఎంలతో సోమవారం నాగారం మున్సిపల్ పరిధిలోని శిల్పా నగర్, మోడీ అపార్ట్మెంట్స్,రవీంద్ర నగర్ కాలనీలో డమ్మీ ఈవీఎంలతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ నెల 30న జరుగునున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును ఈవీఎంల ద్వారా ఎలా ఉపయోగించుకోవాలో డమ్మీ ఈవీఎంలతో అవగాహన కల్పించారు.ఈవీఎంల ద్వారా ఓటు వేసే పద్ధతిపై వయస్సు పైబడిన వాళ్లు, పాత తరానికి అవగాహన ఎంతో అవసరం అన్నారు.ఏ ఒక్కరి ఓటు వృధా కావద్దని ఉద్దేశంతో అన్ని పార్టీలు డమ్మీ ఈవీఎంలతో సామూహికంగా,ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు తేల శ్రీధర్ గౌడ్,కౌకుట్ల రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27రాయికల్ మండల పరిధిలోని వద్దె లింగాపూర్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం ఎన్నికల ప్రవర్తన నియమావలి ని అతిక్రమించి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని ఎస్ ఎస్ టి. టీం ఇంచార్జ్ శరతేజ, మరియు పోలీసు అధికారులు అతని వద్ద నుండి 21.2 లీటర్లు మద్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసారు . ఈ కార్యక్రమంలోరాయికల్ పోలీసులు శేఖర్, జీ ,మోహన్, శేఖర్ ,ఎస్ మహేష్, సాయి శేఖర్.నక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ని భారీ మెజార్టీతో గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జరపు శ్రీనివాస్

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 27:కోరుట్ల నియోజకవర్గం లో జరుగుతున్న ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్ని సర్వేలు ప్రజలు గెలిపిస్తామని భావన ఉంది గనుక టిఆర్ఎస్ పార్టీ గాని బిజెపి పార్టీ గానీ ఓడిపోతున్నామని ఆలోచనతో ఓడిపోతున్నామని భయంతో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావట్లేదు తనను గెలిపించిన ప్రజలని శాపనార్థాలు పెడుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ అన్నారు. బిజెపి ధర్మపురి అరవింద్ నియంత లాగా మాట్లాడుతూ డబ్బుతో మద్యంతో గెలవాలని ప్రయత్నిస్తున్నారు అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లికార్జున కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుచుతూ జువాడి నరసింగరావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరినీ మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ, కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి మండల ఉపాధ్యక్షులు ఇల్లందుల రాజు, పట్టణ కార్యదర్శి కంబ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## దిగజారుడు రాజకీయాలకు దిగిన జీవన్ పచ్చి అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యం

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్: జగిత్యాల ప్రతినిధి నవంబర్ 27 సీనియర్ నాయకుడైన జీవన్ రెడ్డి హుందాతనముతో రాజకీయాలు చేయాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలకు దిగాడని పచ్చి అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతూ సానుభూతి పొందాలని చూస్తున్నాడని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు సోమవారానికి బీఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో విలేఖరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన జీవన్ రెడ్డి పరిణతి చెందిన రాజకీయాలు చేయాల్సింది పోయి ఓటమి తప్పదని తెలిసి పచ్చి అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడన్నారు మాస్టర్ ప్లాన్ జీ ఓ ఒక డ్రాఫ్ట్ మాత్రమేనని అభ్యంతరాలను తెలుసుకోవడానికి తీశారని తిరిగి రద్దు చేయించినా ఇప్పటికి మెడమీద కత్తి వేళాడి ఉందంటూ పచ్చి అబద్దలాడుతున్నారన్నారు రాజీవ్ రహదారిని నేనే నిర్మించానని జీవన్ చెప్పుకుంటున్నాడని అయితే ఫోర్ లైన్ రహదారి రామగుండానికి ఎందుకు పోయిందని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించారు అలాగే తెలుగుదేశం హయాంలో బైపాస్ రొడ్డు నిర్మాణం జరిగితే తానే నిర్మించానని జీవన్ రెడ్డి చెప్పుకోవడం మరో అబద్దానికి నిదర్శనమని ఎమ్మెల్యే చెప్పారు జీవన్ చేసిన అభివృద్ధి తక్కువని నేను చెపట్టే అభివృద్ధి పనులకు అడ్డుపడడమే పనిగా పెట్టుకున్నదన్నారు యావర్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని చూస్తుంటే ఆయనకు చెందిన ఓ న్యాయవాదితో పనులను ఆపేందుకు కుట్రలకు తెరలేపాదన్నారు బీట్ బజార్లో సమీకృత మార్కెట్ ఎందుకని అనడం రైతు బజార్ను అడ్డుకోవడం మెడికల్ కళాశాల ఇక్కడేందుకు అని మాట్లాడడం కాళేశ్వరం నుంచి ఒక చుక్క నీరు రావడం లేదా ఇలా ప్రతి పనికి అడ్డుపడడమే జీవన్ పనిగా పెట్టుకున్నదన్నారు 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో జీవన్ చెప్పాలని డా సంజయ్ ప్రశ్నించారు తెలంగాణ ప్రభుత్వం విద్య ఉద్యోగం సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని గత తొమ్మిదినర ఏండ్లలో 1 లక్ష 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని 2004 14 కాంగ్రెస్ పాలనలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని సంజయ్ అన్నారు పది ఏండ్ల కాంగ్రెస్ కాలంలో పెన్షన్ల క్రింద రెండు వందల కోట్లు ఖర్చు చేయలేదని అదే మా పాలనలో వెయ్యి కోట్లు సంక్షేమానికి 350 కోట్లు పెన్షన్లకు ఖర్చు చేశామని ఎమ్మెల్యే చెప్పారు ప్రశ్నించే తత్వం ఉన్న వ్యక్తి రాజకీయాల్లో ఉంటే మంచిదని మరో రెండేండ్లు ఎమ్మెల్సీగా అవకాశం జీవన్ రెడ్డికి వున్నా ఈ ఎన్నికల్లో గెలవడానికి పచ్చి అబద్దాలతో ప్రజల సానుభూతి కోసం మభ్యపెట్టడం సరికాదన్నారు ప్రజలను మరోసారి మభ్యపెట్టడానికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీల బాండ్ పేపర్ను దేవుడు ముందు పెట్టి కొత్త ఎత్తుగడ వేస్తున్నాడని ఇదికూడా ఎంపీ అర్వింద్ రైతులకిచ్చిన బాండ్ లాంటిదేనని సంజయ్ అన్నారు. అంకుల్ కళ్లలో ఆనందం కోసం ఎంపీ అర్వింద్ డైరెక్షన్ లో జీవన్ రెడ్డి యాక్షన్ కు దిగారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు ఇక పదేపదే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నాడని కేసీఆర్ పై ప్రచారం చేస్తున్న జీవన్ రెడ్డి కాంగ్రెస్ పదేండ్ల పాలనలో వెనుకబడిన ప్రాంతాలకు కేంద్రం బీఆర్ జీఎఫ్ నిదులెందుకు ఇచ్చిందో జీవన్ రెడ్డి చెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు బీఆర్ జీఎఫ్ నిధులు పొందిన 9 జిల్లాలలో అప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్న విషయం జీవన్ రెడ్డి గుర్తుచేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు జగిత్యాల అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకారంతో ఎంతో కృషిచేశానని మరోసారి అవకాశము ఇస్తే ఇంతకు మించిన అభివృద్ధిని చేసి చూపిస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చెప్పారు జీవన్ రెడ్డిని నమ్ముకుంటే జగిత్యాల అభివృద్ధి మాట అటుంచి వెనుకబాటు తప్పదని నియోజకవర్గ ప్రజలు గుర్తుంచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు ఆయన వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎల్లా గంగరాజంతోపాటు బీఆర్ ఎస్ నాయకులు ఉన్నారు



## ఆడకూతురు వివాహానికి యువనేత అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ జడ్చర్ల నవంబర్ 27:రాజాపూర్ మండల కేంద్రంలోని వడ్ల జగదీశ్వర చారి కూతురు వడ్ల యశ్విత వివాహానికి %దీ=ా% పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గ్రామ పెద్దలు మరియు అభిమన్యు యువసేన నాయకుల ద్వారా 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి, సర్పంచుల సంఘం మండలధ్యక్షులు కప్పేరి బచ్చిరెడ్డి, మాజీ ఎంపిపి హొస్మగల్ల నర్సింహులు, సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, %దీ=ా% పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాచమల్ల యాదగిరి, వార్డ్ సభ్యులు అచ్చయ్య, సత్యయ్య, దేవేందర్, విజయ్, లింగం, శ్రీనివాస్, హన్మంతు %దీ=ా% నాయకులు గ్రామస్తులు తదితరులు వున్నారు.



## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ

### జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల నవంబర్ 27:తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అని, రానున్నది ఇందిరమ్మ రాజ్యమని జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం రాజాపూర్ మండలంలోని పలుగుట్ట తండా, కల్లేపల్లి అగ్రహారం పొట్లపల్లి, బీబీనగర్ చంద్రీయ తాండ, యారోన్ పల్లి, నాన్ చెరువు మల్లెపల్లి, ముదిరెడ్డిపల్లి, రాయపల్లి, రాజాపూర్ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ జనంపల్లి అనిరుధ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. పలుగడ్డ తండాలో ఈ సందర్భంగా జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని, ఇందిరా గాంధీ ఇల్లు, ఆరోగ్యశ్రీ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్లో విలీనం చేస్తారని కెసిఆర్ మాట తప్పడని అన్నారు. అలాగే తొలి ముఖ్యమంత్రిని దళితులను చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం అని మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు వేయించుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇంటి పాలన పోవాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ అమూల్యమైన ఓటును ఆలోచించి ఎవరు అభివృద్ధి పరుస్తారో వారికే పట్టం కట్టాలని ఆయన తెలిపారు. ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పే మాయమాటలను నమ్మే పరిస్థితిలో లేరని రానున్నది ఇందిరమ్మ రాజ్యం అని, ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజులలో అమలుపరిచే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. జడ్చర్ల అసెంబ్లీ స్థానిక అభ్యర్థి నేనని లక్ష్మారెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన వ్యక్తిని రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నన్ను కాదని లక్ష్మారెడ్డికి ఓటేసి ఇబ్బందులకు గురికా వద్దన్నారు. ఇనాం భూములను పట్టాలు చేయకుండా ధరణి సాఫ్ట్వేర్తో పేద ప్రజలను ఇబ్బందులను గురిచేస్తున్నారని ఈ విషయమై ఒక్కసారి కూడా మంత్రిగా ఉండి లక్ష్మారెడ్డి మాట్లాడలేదన్నారు. అంటే అలాంటి భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి కోట్లల్లో అమ్ముకొని కోట్లు సంపాదించి తను లాభపడాలనే తప్ప పేద ప్రజలకు న్యాయం చేయాలనే వ్యక్తి లక్ష్మారెడ్డి కాదని అది మీరు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య, యూత్ వింగ్ అధ్యక్షులు వెంకట్ నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ శివకుమార్, రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయాలు వ్యాపారం అవుతున్న వేళ ప్రజాగళమైన నాయకున్ని ఎన్నుకోవాలి

### లిచట్టసభల్లో ఎర్రజెండా అవసరం

### సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి

మిర్యాలగూడ ,నవంబర్ :- 27 ( వార్త మిర్రర్)46 సంవత్సరాలు ప్రజా ఉద్యమంలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేసిన జూలకంటి రంగారెడ్డి నీ గెలిపించుకొని అసెంబ్లీకి పంపాలని సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జూలకంటి రంగారెడ్డి కి మద్దతుగా రౌండ్ వద్ద జరిగిన కార్నర్ మీటింగులో పాల్గొన్నారు. సిపిఎం కార్యకర్తలతో పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. మిర్యాలగూడ ప్రజలు ఓటు వేసేటప్పుడు పార్టీల గురించి ఆలోచించకుండా ప్రజా సమస్యలపై శాసనసభ్యులుగా ఉన్నప్పుడు అసెంబ్లీలో ప్రశ్నించి, కొట్లాడి అభివృద్ధి పనులు సాధించుకున్న రంగారెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. నేడు రాజకీయాలు ఒక వ్యాపారంగా మారాయని తెలంగాణ రాష్ట్రంలో కొన్ని పార్టీలు రాజకీయ వ్యాపారం చేస్తున్నాయని, విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్న వీరు తిరిగి లాభం పొందే వ్యాపారస్తులుగా మారారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలను పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని అన్నారు. నిరుద్యోగం పెరిగి యువత నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుంటే, ప్రశ్నిస్తుంటే వారిని అణిచివేస్తున్నారని అన్నారు. నేడు దేశములో రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం ఇస్తున్నానని చెబుతున్న మోదీ, చట్టం ప్రకారము ప్రతి వ్యక్తికి5 కిలోల బియ్యంతో పాటు, మరొక ఐదు కిలోల బియ్యం కిలో మూడు రూపాయలకు ఇవ్వవలసిన సబ్సిడీ బియ్యాన్ని ఎత్తివేసారని అన్నారు. నేడు బియ్యపు ధర కిలో 50 రూపాయలు ఉండగా సామాన్య పౌరులపై ఆర్థిక భారాన్ని మోపుతూ, ప్రభుత్వ ఖజానాను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపిని రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీని ఓడించాలని, సిపిఎం పార్టీ అభ్యర్థులు 19 స్థానాలలో పోటీ చేస్తున్నారని, మిగిలిన స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నామని అన్నారు.సిపిఎం ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రతి ఓటరు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులలో ఎవరు గెలిచినా అసెంబ్లీలో వెనక చెట్లు కూర్చునే వారేనని, ప్రజా సమస్యలపై గళం విప్పే అవకాశం వారికి ఉండదని అన్నారు. జాతీయ పార్టీ సిపిఎం పార్టీ సభ్యులుగా ముందు వరుసలో కూర్చొని అసెంబ్లీలో కొట్లాడి ప్రజా సమస్యలకు పరిష్కారం సూచిస్తానని అన్నారు. తాను శాసనసభ్యులుగా ఉన్న కాలంలో జరిగిన అభివృద్ధి పనులను, శాసనసభ్యుడు నల్లమోతు భాస్కరరావు తాను అభివృద్ధి చేశానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ఈ రోడ్ షోలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు తీగల సాగర్, శ్రీరామ్ నాయక్ ,రమ ,ఎం.వి.రమణ, నారీ ఐలయ్య, డి, మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు ,రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావండ్ల పాండు, నూకల జగదీష్ చంద్ర, పరశురాములు, వరలక్ష్మి, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, అయూబ్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సంగెం మూసి త్రివేణి సంగమానికి పోటెత్తిన భక్తులు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 27యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామా పరిధిలో గల ముచుకుందా మూసీనది త్రివేణి సంగమంకు భక్తులు పోటెత్తారు,సోమవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు భీమలింగేశ్వరుని దర్శించుకుని అర్చనలు అభిషేకాలు, దీపారాధన చేశారు, హైదరాబాద్ శివారు ప్రాంతం కావడంతో దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్వాదించారు, పవిత్రమైన రోజు కావడంతో ప్రజలు ఆ పరమశివుని ఆశీస్సులు మా పిల్లాపాపలపై ఉండాలని,అందర్నీ క్షేమంగా చూడాలని వేడుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దు

### నేడు రైతు బంధును ఆపిన ద్రోహి కాంగ్రెస్ పార్టీ కాదా...

### బారాస అభ్యర్థి నాగజ్యోతి ని గెలిపిస్తేనే ములుగు అభివృద్ధికి కృషి చేస్తా

### తల్లికి బువ్వ పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు కొనిస్తా అంటే ఎలా?

### ములుగు పై ప్రేమతో జిల్లా ఏర్పాటు చేశాం ..

### ఏటూర్ నాగారం డివిజన్ చేశాం

### కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంది...

### మా పార్టీ సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి...

### కాంగ్రెస్ భాజపా పార్టీలకు ఓటు ద్వారా ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి

### ఏటూరు నాగారం రోడ్ షోలో పాల్గొన్న

### బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి మంత్రి కేటీఆర్



వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిది నవంబర్ 27.ములుగు నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి మంత్రి తారక రామారావు ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లాడుతూ బారాస అభ్యర్థి ఆదివాసి గిరిజన బిడ్డ అయిన బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో గెలిపించి ములుగు నియోజకవర్గ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ప్రజలకు పిలుపునిస్తూ జ్యోతిని గెలిపిస్తేనే ములుగు అభివృద్ధికి కృషి చేస్తాం లేకపోతే లేదన్నారు. కాంగ్రెస్ వారి మాటలు వింటే తల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు కొనిస్తా అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ముళ్ళ చెట్టుకు నీళ్లు పోసి పండ్లు రావాలంటే వస్తాయా! యుద్ధంలో కత్తి వేరే వారికి ఇచ్చి వట్టి చేతులతో మమ్ములను కథనా రంగంలో దూకం అంటే ఎలా? రైతుల నోటికాడి బుక్క ఆగం చేసింది రేవంత్ రెడ్డి కాదా రైతుబంధు ఆపిన ద్రోహి రేవంత్ రెడ్డి కాదా ! అని ఎమ్మెల్యే సీతక్క తల్లిదండ్రులకు సైతం పోడు భూముల పట్టా ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి కాదా ?అని ఈ గత అసెంబ్లీ ఎన్నికల్లో మా అభ్యర్థి ని ఓడించినా కానీ ములుగు నియోజకవర్గంపై ప్రేమతో ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఏర్పాటు చేశామని, మెడికల్ కాలేజీ , 200 పడకల ఆసుపత్రి , ఆర్టీవో అందుబాటులోకి తెచ్చామని మల్లంపల్లి ని మండలం గా ప్రకటిస్తూ, ఏటూర్ నాగారం అడవి ప్రాంత ప్రజల బాగోగులు చూసుకొనుటకు రెవెన్యూ డివిజన్ , డయాలసిస్ సెంటర్, తల సేమియా వ్యాధి నిర్మూలనకు కృషి , ఇలా చెప్పుకుంటూ పోతే బారాస ప్రభుత్వం ఏర్పాటైనప్పటినుండి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, వృద్ధులు, వితంతువులకు ఆసరా పెన్షన్లు రైతుబంధు, రైతు బీమా, బీసీ బందు , మైనార్టీ బందు, తెలంగాణలోని దళితుల అభివృద్ధికి ప్రత్యేక దళిత బంధు కార్యక్రమం, ఈసారి ప్రభుత్వం ఏర్పాటైన తక్షణమే గిరిజనులకు గిరిజన బందు , గిరిజన ఆరాధ్య దైవాలైన సమ్మక్క సారక్క జాతర అభివృద్ధికి కృషి చేయడం రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు తేవడంలోని కృషి ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే మన ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో ప్రజల సంక్షేమ%శీ% పెట్టుకొని పాలన చేస్తున్న దూర దృష్టి గల మేధావి కేసిఆర్ అన్నారు. గతంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలవల్ల సుమారు 60 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర దీనికి కారణం నమ్మలేని ప్రణాళికలతో ప్రజలను మభ్యపెట్టి నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలతో ఓటు పొందాలని అత్యాశపడుతు న్నారని, కాంగ్రెస్ భాజపా పార్టీలకు ఓటు ద్వారా ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ములుగు నియోజకవర్గ అభివృద్ధిలో పాలు పంచుకోవడానికి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిలో పాలుపంచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ ఎమ్ ఎల్ సి పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, బారాస ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ లోపేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

దేవరకొండ నవంబర్ 27 వార్త మిర్రర్ :ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం దేవరకొండ పట్టణం ఎనిమిదో వార్డులో ఇంటింటికీ ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ నేతాళ్ళ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, యంపీపి జాని యాదవ్, రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఓటర్ల నుండి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ది కుంటుపడిందని, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, పక్కా ఇండ్లు ఏవి కూడా ప్రజలకు అందలేదని గుర్తు చేశారు. మారుమూల ప్రాంతంగా పేరొందిన దేవరకొండ ప్రజలు జీవన పరిస్థితి బీఆర్ఎస్ పాలనలో మరింత దిగజారిందని అన్నారు. పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోను, దేవరకొండలోనూ అధికారంలోకి రావాలని అందుకు ప్రజలంతా ఆలోచించి చెయ్యి గుర్తుకు ఓటేసి సీపీఐ, టీజేస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలు నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపీపి పులిజాల కేశవులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమమహేశ్వర్, కమ్యూనిస్టు నాయకులు పర్వత రెడ్డి, కూరగాయల సంఘం అధ్యక్షులు పగిడిమర్రి విశ్వం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## దేవరకొండ లో బీజేపి బలహీన వర్గాల ఆశీర్వాద సభను విజయంతం చేయండి



దేవరకొండ నవంబర్ 27 వార్త మిర్రర్ :బిజెపి బడుగు బలహీన వర్గాల ప్రజా ఆశీర్వాద సభ ను విజయవంతం చేయలని బీజేపి నాయకులు పిలుపు నిచ్చారు.దేవరకొండలో బిజెపి నిర్వహించే బడుగు బలహీన వర్గాల ప్రజా ఆశీర్వాద సభ వేదికను భారతీయ జనతా పార్టీ నాయకులు పరిశీలించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవిస్ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లోని ప్రజలు ప్రజా ప్రతినిధులు బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.పరిశీలించిన వారిలో దేవరకొండ డిఎస్పి సిఐ లతో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దవా శ్రీనివాసులు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు...

## ప్రియాంక గాంధీ రాకతో జనసంద్రమైన భువనగిరి



వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 27యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రియాంక గాంధీ సభకు జన ప్రభంజనం సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద జరిగిన భువనగిరినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజయ సంకల్ప సభకి ప్రియాంక గాంధీ ముఖ్య అతిధిగాహా జరయ్యారువారికి స్థానిక ప్రజాప్రతినిధులు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు,అనంతరం వినాయక చౌరస్తా వద్దకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మా ట్లాడుతుతెలంగాణలో జరుగుతున్న బీ ఆర్ ఎస్ ప్రభుత్వ ఫామ్ హౌస్ ముఖ్య మంత్రి పాలనతో ప్రజల జీవితాలు చితికిపోతునా ్నయని,భూదందాలు లిక్కర్,మాఫియాత ో,ప్రజాప్రతినిధులు వేల కోట్లు సంపాదిస్తూ విలాసవంతమైన జీవితాలు గడుపుతూ పాలనని,గాలికొదిలేసారన్నారు,దొరల తెలంగాణ కాకుండా ప్రజల తెలంగాణ కావాలంటే అది కాంగ్రెస్ తోనేసాధ్యమన్నారు,బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు రెండు ఒకటేనని వాళ్లకి తోడుగా ఎంఐఎం కూడా,జతకట్టిందన్నారు,పోరాటాల తెలంగాణగడ్డల ోప్రజలుచైతన్యవంతులని వారు ఎప్పుడూ తమ ఓట్లని అమ్ముకోరని గుర్తు చేసారు,మరోసారి బీఆర్ఎస్ కి అవకాశం ఇస్తే అవినీతి ఆకాశాన్నితాకుంతుం దనితెలియజేసారు, అనునిత్యం ప్రజల మధ్య ఉండి వాళ్ళ కష్టసుఖాల్లో తోడు ఉండే ప్రజా నాయకుడు అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలని కోరారు.



## మల్లాపూర్ మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 27 :శాంతియుత వాతావరణం లో ఎన్నికలను నిర్వహించడానికి మల్లాపూర్ మండల కేంద్రంలో బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అఖిల్ మహత్యం ఆదేశాల మేరకు పట్టణం, మండలంలోని ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శక నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ లు అన్ని ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయిదబలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ రామ్ స్వరూప్ బిష్ణోయ్, రామ్ నివాస్, బాబులాల్ యాదవ్, సీఐ లక్ష్మీనారాయణ,ఎస్ఐ నవీన్ కుమార్, బిఎస్ఎఫ్ ఫోర్సు , బిఎస్ఎఫ్ అధికారులు, స్థానిక పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కుంభం గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 27యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వారం రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ప్రజలంతా సంతోషంగా ఉండే రోజులు వచ్చాయని వారు అన్నారు,భువనగిరినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేయి గుర్తు మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సలి గంజి బిక్షపతి ఎంపీటీసీ నీలం లలిత బాబూరావు,జేల్లా నరేందర్,ఎనుగుల ఐలయ్య,చిల్లర స్వామి పులగుర్ల లింగారెడ్డి,సంగిశెట్టి రమేష్ పాలకూరర్ల మచ్చేందర్ గౌడ్ పాలకూర అంజయ్య,కోమటిరెడ్డి మల్లారెడ్డి,పాలకూర మల్లేశం సలిగంజి పృద్వి మండి పెళ్లి నరేష్ ఏనుగుల విష్ణు ఏనుగుల ఉమేష్ గోపాల్ నరేష్ యాదయ్య రాజు నరసింహ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 6 గ్యారంటీలు అమలు చేస్తానని ప్రమాణం చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నరసింగరావు

మెట్ పల్లి వార్తా మిర్రర్ నవంబర్ 27:కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను కోరుట్ల నియోజకవర్గంలో అమలు చెస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి జువ్వాడి నరసింగరావు సోమవారం ప్రమాణం చేశారు. తాను గెలిచి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తే నియోజకవర్గం లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు సేవ చేస్తామన్నారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు



## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం మిర్యాలగూడ అసెంబ్లీకి మొత్తం ఓటర్ల సంఖ్య 2,31,391 లిరిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ, నవంబర్ 27:- ( వార్త మిర్రర్)ః మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో అనుబంధ జాబితా కలుపుకుని సుమారు 2,31,391 మంది ఓటర్లు ఉన్నారని మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి.చెన్నయ్య తెలిపారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఇందులో పురుషులు 1,13, 912మంది, మహిళలు 1,17,455 మంది, ట్రాన్స్ జెండర్ 25, సర్వీస్ ఓటర్స్ 31 మంది ఉన్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని 263 పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షణకు 30 మంది సెక్టరియల్ ఆఫీసర్స్, 30 మంది రూట్ ఆఫీసర్స్, 1,841 పోలింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామన్నారు. సుమారు178 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. నియోజవర్గంలోని సుమారు 1,250 మంది దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చేందుకు ఆటో రిక్షాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. వారిని పోలింగ్ కేంద్రంలోనికి వీల్ చైర్స్ లో తీసుకెళ్లేందుకు వాలంటీర్లు నియమించామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో పోల్ చిట్టీల కోసం హెల్ప్ డెస్క్ ప్రాథమిక చికిత్స కోసం వైద్య సహాయ టీమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల సామాగ్రి తరలింపు కేంద్రంలో ఈ నెల 28 సాయంత్రం సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రమైన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధికారులు, సిబ్బంది పనులు ప్రారంభిస్తారని, 29న 56 బస్సుల్లో సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తారని తెలిపారు. ఆయన వెంట మిర్యాలగూడ, మాడుగులపల్లి తహశీల్దార్లు హరిబాబు, ఎండి. జమీరుద్దున్ లన్నారు.

## డబ్బులు,మద్యం పంపిణీ చెయ్యకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలి

### మన టీఆర్ఎస్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి:పురం సంతోష్ కుమార్



నార్కట్ పల్లి వార్తా మిర్రర్: నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో సోమవారం రోజున విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మన టీఆర్ఎస్ పార్టీ నకిరేకల్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పురం సంతోష్ కుమార్ మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో రామన్న పేట,చిట్యాల,నార్కట్ పల్లి, కట్టాంగురు,నకిరేకల్,కేతేపల్లి,అరు మండలాల్లోని ఆయా గ్రామ సరిహద్దులు పోలీస్ పికెటింగ్ గట్టి బందోబస్తును పోలీస్ ఉన్నత అధికారులు ఏర్పాటు చేయాలని, బీఅర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు,మద్యం సరఫరా చేసి వాళ్ళను మభ్య పెట్టే గెలవాలని చూస్తున్నారని,నీతిగా నిజాయితీగా ఓట్లు వేసే ప్రజలకు లేని,పోని ఆశలు చూపి ఓట్లు దండుకోనీ గెలిచి ప్రజలను పట్టించుకోవటం లేకుండా చేయాలని చూస్తున్నారని,భారత రాజ్యాంగలో అవినీతి లేని పాలన కొనసాగాలని రాసి ఉంటే వీళ్లు ఓటుకు నోటు అన్నట్లు విచ్చల విడిగా డబ్బులు,మద్యం పంపిణీ చేసి అడ్డదారిలో గెలవాలని చూస్తున్నారు.ముఖ్యంగా నార్కట్ పల్లి లోని మునుగోడు చౌరస్తా, రోడ్డు,అమ్మనబోలు రోడ్డు చౌరస్తా,నల్లగొండ రోడ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి చౌరస్తా,మాంద్ర రోడ్ చౌరస్తా,చిట్యాలలో ఉరుమడ్ల రోడ్,రామన్న పేట రోడ్,వనిపాకల రోడ్,కట్టంగుర్ లో నల్లగొండ రోడ్, ఇదులూరు రోడ్,కురుమర్తి రోడ్,నకిరేకల్ లో కడపర్తి రోడ్,మిర్యాలగూడ రోడ్,సూర్యాపేట రోడ్,మూసి రోడ్,ఇనుపాముల రోడ్,కేతేపల్లి లో భీమరం రోడ్,రామన్న పేటలో వలిగొండ రోడ్,పెద్దకాపర్తి రోడ్,నిర్ణముల రోడ్ అన్ని ప్రాంతాల్లో కార్లు,బైక్ లు,బస్సులు,లారీలు,ట్రాక్టర్లు,ఆటోలు ప్రతి ఒక్క వాహనాన్ని వదలకుంగ అన్ని చెకింగ్ లు చేసి గట్టి పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడాలని పురం సంతోష్ కుమార్ అధికారులను కోరుతున్నానని విలేకరులకు తెలిపారు.



## పైళ్ళగెలుపు కోసం వారి సతీమణి వనిత రెడ్డి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 27యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోలిగూడెం గ్రామంలో ఆదివారము రాత్రి బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డి గెలుపు కోసం వారి సతీమణి వనిత రెడ్డి గడప గడపకు తిరుగుతు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి ఒక్క ఓటరుకు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు,మూడోవసారి ఎమ్మెల్యేగా పైళ్ళ శేఖర్ రెడ్డిని గెలిపించాలని భువనగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తారని ఆమె తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆత్మీయా సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమదయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజు పి ఎస్ ఫంక్షన్ హాల్లో మూడు మండలాలు ఆత్మకూరు(ఎం) ,గుండాల ,మూటకొండూర్ మండలాల గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆలేరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రస్తుత ఎమ్మెల్యేని మూడవసారి గెల్పిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఎ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి,ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్,రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్,జిల్లా, మండల, గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## చందంపేట లో బాలు నాయక్ గెలుపుకోసం నిరుద్యోగుల ఇంటింటి ప్రచారం

చందంపేట నవంబర్ 27 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రం లో నడుస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా, విద్యార్థులకు నిరుద్యోగులకు జరిగిన అన్యాయలను నిరసిస్తూ, దేవరకొండ సిపిఐ, టిజేయస్ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపు కొరకు చందంపేట గ్రామంలో విద్యార్తి నిరుద్యోగులు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.సీఎం కేసీఆర్ తాను ఇచ్చిన ఎన్నో హామీలను నెరవేర్చలేదు,రైతులకు రూణమాఫీ చేయలేదని,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మీ ఓటు చాలా విలువైనది.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల త్యాగాల వల్లే తెలంగాణ ఏర్పడిందని, అలాంటి రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము భావించామన్నారు.ఎంతోమంది ప్రాణత్యాగం చేస్తే వచ్చిన తెలంగాణలో అమరుల ఆకాంక్షలు నెరవేరా లేదు అని,ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అందరి ఆకాంక్షలు నెరవేరాలన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నిరుద్యోగుల కష్టాలు తొలగిపోతాయని,నిరుద్యోగంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. టీఎస్పీఎస్సీ పరీక్ష పేపర్లు లీక్ కావడంతో యువతను తీవ్ర నిరుత్సాహానికి గురి అయ్యిందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ రాహుల్ గాంధీ నేతృత్వంలో అమలు చేస్తారని యువకులు గడప గడపకు కార్యక్రమం లో గ్రామంలో ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి మహిళ ఖాతాలో రూ.2500,రూ.500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతుకు ఏడాదికి రూ.15వేలు, వరికి కనీస మద్దతుతో పాటు రూ.500 బోనస్,ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తారని యువకులు తెలియజేశారు. ఈ ప్రచారం లో మాక్దూమ్, యుగేందర్, గిరి, యల్లయ్య, భరత్,కృష్ణంరాజు,గౌస్,అంజి,మహేష్, కళ్యాణ్, కొండల్,సాయి, నవీన్, తదితరులు పాల్గొన్నారు..



## ఆత్మకూరు(ఎం)మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెసు పార్టీ ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కొరకు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోను మరియు ఆత్మకూరు(ఎం) మండలంలోని 280వ బూత్ లో ప్రచారం నిర్వహించిన కాంగ్రెసు పార్టీ నాయకులు.ఈ ప్రచార కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గడపగడపకు ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం రోజు గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని బ్యాలెట్ నమునాను ఓటర్లలో చూపిస్తూ అవగాహన కల్పించారు. ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కోమిరెల్లి నర్సిరెడ్డి,కౌకుంట్ల మదుసూధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గొడ్డటి శ్రీను, రైతుబందు సమితి సభ్యులు తుమ్మల మహేందర్ రెడ్డి, తుమ్మల(జీపు)నర్సిరెడ్డి, తోల్పునూరి (బొంబాయి) అంజయ్య గౌడ్,కోస్న అబ్బయ్య,తుమ్మల శ్రావణ్ రెడ్డి, కోస్న నవీన్,తుమ్మల రాజశేఖర్ రెడ్డి,కోస్న అవిలిమల్లు, నాగం మల్లారెడ్డి, నాగం నర్సిరెడ్డి, కోమిరెల్లి మల్లారెడ్డి, కౌకుంట్ల కృష్ణారెడ్డి,తుమ్మల నర్సింహ రెడ్డి, ఏనుగు లక్ష్మారెడ్డి, కోమిరెల్లి నరెందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అంటూ ఒక్క సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి చూడండి అని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కామునిగుడెం గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహిస్తున్న ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెసు పార్టీ నాయకులు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య అధికారంలోకి వస్తేనే కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో లో పెట్టిన 6 గ్యారంటీల ద్వారా అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతుందని, నీళ్ళు నిధులు నియామకాలు సక్రమంగా అమలు అవుతాయని విస్తృత ప్రచారం నిర్వహించి ఓటర్లకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం అనంత రెడ్డి, యాస వెంకట్ రెడ్డి,తవిటి వెంకన్న,అనిల్, రాజు, తదితరులు ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.



## రాజపేట మండలంలో బీర్ల ఐలయ్య ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల, సోమారం,లక్ష్మమక్క పల్లి, పారుపల్లి, బూర్గుపలి ్ల,కుర్రారాం ,దూదివేంకటపురం,గ్రామాల్లో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.ప్రతి గడపగడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



## తమను బలవంతంగా బిఆర్ఎస్ పార్టీలో జైను చేసారని తిరిగి కాంగ్రెసు పార్టీలోనే చేరుతున్నాం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లె పహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో బలవంతంగా గజ్జెల్లి నాగేష్, ఆలంశెట్టి ప్రవీణ్ను బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ చేశారు. కానీ యువజన నాయకులు ఆ పార్టీలో ఉండలేక తిరిగి కాంగ్రెస్ ప్రభంజనానికి మా వంతు మద్దతు ఉండాలని బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి పథంలోకి రావాలంటే కాంగ్రెస్ పార్టీ తోటి సాధ్యమవుతుందని నమ్మకంతో సొంత గుడికి చేరుకున్నాం. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తమ వంతు ప్రయత్నంగా కృషి చేస్తామని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో జైన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పాల్గొన్నారు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్. యువత మేలుకో కాంగ్రెస్ ను ఏలుకో భవిష్యత్తు మార్చుకో అంటు నినాదాలు చేశారు.



## యాదగిరిగుట్ట మండలంలో ఎన్నికల వేళ బి.ఆర్.ఎస్. పార్టీకి భారీ షాక్

### "యాదగిరిగుట్ట టౌన్లో బీర్ల ఐలయ్య ముమ్మర ప్రచారం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇండ్ల వెంకటేష్,పల్లెపాటి కృష్ణయ్య, దర్శనం నాగరాజు , రాజు, జాహంగీర్,ఎండీ వలీ వీరితోపాటు 200 మంది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం రోజు యాదగిరిగుట్ట పట్టణంలో బీర్ల ఐలయ్య ప్రచారం ముమ్మరం చేశారు.యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరామ్ నగర్ న్యూ గుండ్లపల్లిలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య పాల్గొని ప్రచారం నిర్వహించారు . ప్రతి గడప తిరుగుతూ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.వీరితోపాటు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు నియోజకవర్గ, మండల, పట్టణ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు ఓటర్లకు ఈవీఎం బ్యాలెట్ నమూనాను చూపిస్తూ అవగాహన కల్పిస్తు కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి(హస్తం)గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.



## పల్లా రాజేశ్వర్ రెడ్డికి మద్దతు తెలిపిన వడ్డెర సంఘం నాయకులు

బచ్చన్నపేట వార్త మిర్రర్ నవంబర్ 27: బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్స్ లో వడ్డెర సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాత్రి రాజ నర్సయ్య అధ్యక్షతన నియోజకవర్గస్థాయి వడ్డెర్ల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బారాస జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేశ్వర్ రెడ్డి తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలుమల్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వడ్డెర సంఘం నాయకులు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని పలు డిమాండ్లను పల్లా రాజేశ్వర్ రెడ్డి ముందు ఉంచారు.ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్తుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వారికి హెల్త్ ఇన్సూరెన్స్ వారి పిల్లలకు గురుకులాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని వడ్డెరలకు హక్కుగా రావలసిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామని భరోసా కల్పించారు.వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించిన వెంటనే నియోజకవర్గంలో వడ్డెర్ల ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ వరికుప్పల వెంకటేష్ రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు ఇరుగుదిండ్ల కరుణాకర్ మండల అధ్యక్షులు శివరాత్రి రాజు పాల్గొన్నారు.



## హస్తం పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

### "ఇందిరమ్మ రాజ్యం వస్తుంది పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి పక్కా ఇల్లు నిర్మిస్తాం"

ఆత్మకూర్(ఎం) వార్త మిర్రర్ నవంబర్ 27 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని పల్లెర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల గురించి ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు మీయొక్క ఖాతాలో జమ చేయబడుతుందని, ప్రతి మహిళకి గ్యాస్ 500 రూపాయలకే అందించనున్నదని, మహిళలందరికీ కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు భరోసా పేరు మీద రైతులకి 15000, కౌలురైతులకు 12000 రూపాయలు, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు 5 లక్షల రూపాయలు అందజేస్తారని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి బీర్ల ఐలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## తెలంగాణలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

### జనసంద్రమైన ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా

### మాజీ ఎంపీ విజయశాంతి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 27సోమవారం నాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా ఇబ్రహీంపట్నం లో రోడ్ షోలో పాల్గొన్న విజయశాంతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణ వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు స్వాగతిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కి స్వాగతం పలుకుతున్నారని, కష్టపడి పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన చేస్తుందని, బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు, నిరుద్యోగులకు మోసపూరిత వాగ్దానాలు చేస్తూ కాలం వెళ్లదీస్తుందన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, ఆకుల మమత ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి రాంరెడ్డి, మహిళా నాయకులు వివిధ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కారు గుర్తుకు ఓటు వేసి రవీంద్ర కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

### మాకు స్వేచ్ఛనిస్తున్న బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటాం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ

డిండి (గుండ్లపల్లి) నవంబర్ 27 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం లో డిండి మండలం కందుకూరు గ్రామంలో దళిత బలగంతో సమావేశం ఏర్పాటు చేయడం సమావేశంలో కుల పెద్దలతో మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని కుల పెద్దలు తెలియజేయడం జరిగింది.ముదిగొండ ఎల్లేష్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ కాంగ్రెస్ పార్టీలను దళితులు నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు నవంబర్ 30రోజున కారు గుర్తుకు ఓటు వేసి రవీంద్రన్న ను భారి మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గం అధ్యక్షులు పాత కంబాలపల్లి సర్పంచ్ మద్దిమడుగు రవి సూరి ఆర్ట్ శ్రీను దేవయ్య అంజి వెంటయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు..




## జల్ పల్లిలో జోరుగా సబితమ్మ ప్రచారం

వార్త మిర్రర్ నవంబర్ 27 : జల్పలీ రోడ్ షోలో మంత్రి, మహేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు,ప్రజలు.విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి కామెంట్స్ : జల్ పల్లి మునిసిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం... ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఈ ప్రాంతంపై ప్రత్యేక అభిమానం ఉందని,ఈ ప్రాంత అభివృద్ధికి కోట్లాది నిధులు కేటాయించారన్నారు.మరింత అభివృద్ధికి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి... మీ అడబిడ్డగా అండగా ఉంటా.ఈ ప్రాంతంలో ఐటి హబ్ ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిర్ణయించారు. ఐటి కంపెనీల రాకతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని,40 ఎకరాలు ఇప్పటికే కేటాయించామన్నారు.నియోజకవర్గములో మొత్తం 15000 ల చెక్కులలో 4000 జల్ పల్లి షాది ముబారక్ చెక్కులు జల్ పల్లిలో అందించాం.ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతంలో 30 పడకల ఆస్పత్రి మంజూరు చేసారన్నారు.పాఠశాలల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించాము.పహాడీ షరీఫ్ దర్గాకు 14 కోట్లతో ర్యాంప్ రోడ్డు కు నిధులు మంజూరు చేసాం.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో, హైదరాబాద్ లో శాంతి భద్రతలు ఎంతో మెరుగ్గా ఉన్నాయి.నీటి సమస్యతో పాటు దశాబ్దాల సమస్యలకు పరిష్కారం లభించింది.

# ప్రజల సంక్షేమం పట్టని బీజేపీ-కాంగ్రెస్ లకు ఓట్లు అడిగే హక్కు లేదు

### మరింత అభివృద్ధికి బిఆర్ఎస్ ను ఆదరించండి.

### చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటా

### మహేశ్వరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో

### ముందుకెళ్తా: మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ నవంబర్ 27 : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్ పూర్, బాలాజీ నగర్, మల్లాపూర్ లలో సోమవారం నాడు రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత,మహిళలు, ప్రజలు సబితా ఇంద్రారెడ్డి కి అపూర్వ స్వాగతం పలికారు. వారందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు..కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి, బిఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.....ముఖ్యమంత్రి కేసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలో మానవీయ కోణంలో ఆలోచించి అనేక పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.ఇప్పటికే అమలవుతున్న కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు సమాజంలో అనేక మార్పులకు కారణం అయ్యాయన్నారు.దేశంలోనే మొదటిసారి రైతు బంధు,రైతు భీమా పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగగా మార్చారన్నారు.ఇవేవీ ఎన్నికల వాగ్దానాలు కావాని అందరి సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు అన్నారు.వీటిని మరల అధికారంలోకి వస్తే రైతు బంధు 16 వేల వరకు పెంచుతామని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారని సబితా ఇంద్రారెడ్డి గారు గుర్తు చేసారు.ఇన్నాళ్లు పాలించిన పార్టీలు ఇవేమీ చేయకున్న నేడు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయటం సబబు కాదన్నారు.రైతు భీమా స్ఫూర్తితో బతుకుకు ఆర్థిక భరోసా కలిపిస్తూ 93 లక్షల మందికి 5 లక్షల భీమా సౌకర్యం, మరియు పేద మహిళలకు 3 వేలు ఆర్థిక సహాయం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి అనేక పథకాలకు హామీ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది అంటే అది కేసీఆర్ కేటీఆర్ వల్లే సాధ్యమైందని మంత్రి సబితమ్మ అన్నారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు గెలిస్తేనే ప్రజా పాలన వస్తుందని ,నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా తనను, ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత 2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గములో ఆసరా పెన్షన్లు 576 కోట్లు,కళ్యాణాలక్ష్మి కింద 108 కోట్లు,షాది ముబారక్ పథకంతో 51 కోట్లు,ముఖ్యమంత్రి సహాయనిది తో 15 కోట్ల సహాయం చేసినట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు పేర్కొన్నారు.గతంలో మన మహేశ్వరం,ఎల్ బి నగర్ ప్రాంతాలు ఎట్లుండేనో ఇప్పుడు ఎలా మారాయో చూడాలన్నారు. హైదరాబాద్ మహనగరాన్ని విశ్వనగరంగా మారుస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో శివారు ప్రాంతాల వరకు మెట్రో పొడిగింపుతో రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పడతాయన్నారు.శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మించనున్నట్లు తెలిపారు. మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్,నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.నియోజకవర్గములో 176 కోట్ల రూపాయల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు.1200 కోట్లతో కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,10 కోట్లతో జల్ పల్లిలో 30 పడకల ఆస్పత్రి,6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లు,16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గములోని బడంగ్ పేట్,మీర్ పేట్,తుక్కుగూడ,జల్ పల్లి జంట కార్పొరేషన్లు,జంట మునిసిపాలిటీలలో 832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.జంట కార్పొరేషన్ల పరిధిలో ట్ర%శీ%క్ లైన్లు,నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు..తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు,ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో బడంగ్ పేట్,మీర్ పేట్,జల్ పల్లి,తుక్కుగూడ ల పరిధిలోని 11 చెరువులలో 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సుందరికరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.మహేశ్వరం అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి కి పట్టం కట్టండి.::మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి : 3 వేల కోట్ల రూపాయల భారీ నిధులతో మహేశ్వరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి బాటలు వేసిన సబితా ఇంద్రారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ నగర మేయర్,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి గారు పిలుపునిచ్చారు. మహేశ్వరం బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రితో కలిసి సోమవారం ప్రచారంలో పాల్గొన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ...మన ప్రాంతంలో అభివృద్ధి కొనసాగాలంటే సబితమ్మ ను గెలిపించి,బిఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు.



## రామలింగేశ్వర స్వామి సాక్షిగా ప్రమాణ పూర్వకంగా హామి

నార్కెట్‌పల్లి వార్త మిర్రర్:నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు లోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. ఎఐసిసి, టిపిసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 06 గ్యారంటీ ఎన్నికల హామీలను స్వామి వారి సాక్షిగా నియోజకవర్గ ప్రజలకు ప్రమాణ పూర్వకంగా హామి ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం



## కొత్తపల్లి మాణికేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు

చేవెళ్ల: నవంబర్ 27: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో గల మాణికేశ్వరి మాత ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కార్యదర్శి డా. హరి శంకర్, కోశాధికారి విశ్వం, పూజారులు ఆంజనేయులు, బాల్ లింగం, సభ్యులు ప్రభు, లింగారెడ్డి, మాణిక్యం, హనుమంత్ రెడ్డి, భూషణం, నర్సింలు, వెంకటేష్ పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన శ్రీ రాజరాజేశ్వర ఆలయం

శంకర్‌పల్లి: నవంబర్ 27: (వార్త మిర్రర్ న్యూస్): కార్తీక సోమవారం పౌర్ణమి పర్వదినం సందర్భంగా శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఆరవ వార్డులో గల చిన్న శంకర్పల్లి శ్రీ రాజరాజేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మునిసిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి దంపతులు, సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి దంపతులు ఆలయ ప్రధాన పూజారి నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుంచే పరమశివుడికి ప్రత్యేక పూజలు చేపట్టి కార్తిక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దమ్మన్నగారి లక్ష్మీ కృష్ణారెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు పాల్గొన్నారు.



## చిరుమర్తి లింగయ్య మద్దతుగా ప్రచారం

### షీప్స్‌గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్

చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ నకిరేకల్ వార్త మిర్రర్ :నకిరేకల్ నియోజకవర్గం నోముల గ్రామంబి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య భారీ మెజార్టీతో గెలిపించాలని నోముల గ్రామంలో ఇంటి ఇంటికి ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర షీప్స్%ం%గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ నకిరేకల్ మండల కోఆప్షన్ షేక్ ఖాసిం ఖాన్ నోముల గ్రామశాఖ అధ్యక్షులు సోమయ్య గ్రంథాలయ చైర్మన్ ఈర్లపాటి రమేష్ ఎలమకంటి జనయ్య బి. సైదులు బి.రాము సత్యనారాయణ రెడ్డి టీ. వెంకటేష్. పి. లక్ష్మయ్య రాచకొండ పెద్దలు రాచకొండ గోపి తదితరులు పాల్గొన్నారు




## తెలంగాణలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమే

### జనసంద్రమైన ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా

### మాజీ ఎంపీ విజయశాంతి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 27సోమవారం నాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా ఇబ్రహీంపట్నం లో రోడ్ షోలో పాల్గొన్న విజయశాంతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణ వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు స్వాగతిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కి స్వాగతం పలుకుతున్నారని, కష్టపడి పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన చేస్తుందని, బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు, నిరుద్యోగులకు మోసపూరిత వాగ్దానాలు చేస్తూ కాలం వెళ్లదీస్తుందన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, ఆకుల మమత ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి రాంరెడ్డి, మహిళా నాయకులు వివిధ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## విలేకరుల ఓట్లే కీలకం కానున్నాయి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27తెలంగాణ ప్రతి జిల్లాలోని నియోజక వర్గంలో విలేకరుల ఓట్లే కీలకం కానున్నాయి,లిమండల స్థాయిలో ఉన్న విలేకరుల కోసం నాయకులు పడరాని పాట్లు పడుతున్నారు. వారిని ప్రసన్నం చేసుకోవాలని ప్రెస్ క్లబ్బుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రతి క్లబ్లో సుమారు 30 నుండి 100మంది వరకు ఉంటారు. కుటుంబాల విషయానికి వస్తే తల్లి దండ్రులు భార్యాపిల్లల ఓట్లు ఇంకా అధిక మనే చెప్పాలి. విలేకరులు ప్రతి రోజు చాలామందిని కలుస్తూ మాట్లాడుతూ ఉంటారు. ప్రజల అభిప్రాయాలు రాజకీయాలపై పలు సమస్యలపై ఎలా ఉన్నాయని ఆరా తీస్తుంటారు. ఎక్కడ ఏం జరుగుతుందనే విషయాలు వారికి ముందే తెలుస్తాయి.వార్తల సేకరణ కోసం ప్రతి రోజు గ్రామాల్లో పర్యటిస్తారు. స్థానికంగా పట్టు ఉందని గ్రహించిన ఎమ్మెల్యే అభ్యర్థులు విలేకరులు మద్దతు తెలపాలని అభ్యర్థిస్తున్నారు.



## జోరుగా అదం సంతోష్ కుమార్ కు మద్దతు గా ప్రచారాలు..ఇంటికి ఇంటికి ప్రచారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 27.. సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అదం సంతోష్ కుమార్ కు మద్దత్తు గా సోమవారం సికింద్రాబాద్ లోని ఐదు డివిజన్ ల్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు.మెట్టుగూడా డివిజన్ అధ్యక్షుడు రవి చంద్రకుమార్ ఆధ్వర్యంలో కేశవ్ నగర్ కాలని,అలుగడ్డ బాయి,కింది బస్తి,యూత్ వింగ్ గల్లీ ,బొందల గడ్డ, కొత్త బస్తి,ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. అదే విదంగా సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో మేడి బావి,బీదల బస్తి, టిఆర్టీ క్వార్టర్స్, ఇంద్రనగర్ మాజీ కార్పోరేటర్ అదం విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పాదయాత్ర నిర్వహించారు. బౌద్దనగర్ సంజీవ్ పురం కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్,మాజీ కార్పోరేటర్ అదం ఉమాదేవి లు పాల్గొన్నారు.అడ్డగుట్ట ఎ, బి సెక్షన్ లలో అదం సంజయ్ కుమార్ కాంగ్రెస్ నేతలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటికి ఇంటికి తిరుగుతూ 6 గ్యారెంటీ పై స్థానికులు, ఓటర్స్ లకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అప్పుడు ప్రతిపేద వానికి పథకాలు చేరవేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ రాష్ట్ర ప్రజల ఉద్యమ కారుల ఆకాంక్ష లు నెరవేరుస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ షకీల్, కొండల్ కృష్ణ వెంకటేశ్వర, సీతాఫల్ మండి డివిజన్ అధ్యక్షుడు బండి అభిషేక్, మెట్టుగూడా డివిజన్ అధ్యక్షుడు రవిచంద్ర కుమార్, జయరాజ్,వహిద్,రవికాంత్,అనిల్, శంకర్,గంటరాజ్,రవి శంకర్, బెన, పవన్, జామ అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం పెద్దకాపర్తి లో 78వ బూతులు ఎన్నికల ప్రచారాలు భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నమూనా ఈవీఎంతో ప్రచారం నిర్వహించిన మాజీ మార్కెట్ చైర్మన్ కాట%శీ% వెంకటేశం గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంత లింగస్వామి బూత్ కన్వీనర్ నూతి వెంకన్న నీలకంత సరేష్ గుజ్జర్ యాదగిరి మొదలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య

వార్త మిర్రర్ నవంబర్ 27. యాదగిరిగుట్ట. యాదగిరిగుట్ట మండల కేంద్రంలో సోమవారం రోజున ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ అరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ గతంలో కాంగ్రెస్ పేదలకు ఆరోగ్య శ్రీ.ఊచితవిద్యుత్ నిరుపేదలకు ఇల్లు కట్టియించ్చిందని %దీ=హ%. ప్రజలకు ఏమీ న్యాయం చేయి గుర్తుకు ఓటు వేసి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చుకోవాలని ఓటర్లని కోరారు



## చింతపల్లి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి హస్తం పార్టీలోకి

చింతపల్లి, వార్తమిర్రర్ నవంబర్ 27చింతపల్లి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి ఆధ్వర్యంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎర్ర నవీన్ కుమార్(బెల్సేస్), ఎర్ర ప్రవీణ్ కుమార్(పప్పి),కుందేళ్ళ వెంకటేష్,డేరంగుల నర్సింహ,వరికుప్పల లింగస్వామి తదితరులు చేరడం జరిగింది. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలలో విసిగి వేసారిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తంచేసి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి-1 సదానందం,చింతపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు యాదగిరి,చాట్ల కిషన్, కదారి సతీష్ యాదవ్, భోగరాజు మధు, పానుగంటి రాము, ఎండీ జాఫర్, ఎండీ జావీద్, ఎర్ర రాజశేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో బిజెపి50% శాతం ఓట్లతో అధికారంలోకి వస్తుంది

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : బిజేపి 50 శాతం ఓట్లతో అధికారంలోకి రావడానికి గల కారణాల పరిశీలన అంశాలపైసంచలన సర్వే రిపోర్ట్ - భారతీయ జనతా పార్టీ తెలంగాణాలో 50 శాతం ఓటు బ్యాంకు కరారు - ప్రభుత్వ ఏర్పాటుకు ప్రణాళిక వివిధ వర్గాల ఓట్లశాతం:1) ఎంఆర్పిఎస్ 8%2)ఎన్ఆర్ఐ పేరెంట్స - 2%3)బిసి - సిఎం 10%4) వరి కోనుగోలు(అదనంగా రూ.900 ప్రతీ క్వింటాలుకు) రూ.3,100 5%5) మహిళలా రిజర్వేషన్ - 1%6)అగ్రవర్ణ పేదల రిజర్వేషన్- 2%7) కాంగ్రేస్ చేసిన ముస్లింల డిక్లరేషనకు వ్యతిరేకంగా - 2%8) పవన్ కల్యాణ్ -2%9) భారతీయ జనతా పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకు - 15%నేటికి మొత్తం సాధించే ఓటు బ్యాంక్ - 47%ఓటు శాతం ఇంకా పెరగడానికి ఉన్న అంశాలు:1)బిసి సిఎం 2) వరి ధర రూ.3,100 ( రూ.900 ప్రతీ క్వింటాళుకు)సాధించబోయె మొత్తం ఓటు బ్యాంకు 50% పైనేఉచితాలు లెకుండా - బడ్జట్ పై భారం పడకుండా - బంగారు భవిష్యత్తూకు బాటలు.



## ప్రియాంక గాంధీ బహిరంగ సభను జయప్రదం చేయడం కోసం భారీ ఎత్తున తరలివెళ్తున్న 23వ వార్డు కాంగ్రెస్ నాయకులు "ప్రియాంక గాంధీ సందేశాన్ని ఇంటింటికి తీసుకువెళ్తాం కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్‌లి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 27 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు నుండి సోమవారం రోజు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎన్నికల ప్రచార నిమిత్తం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించే బహిరంగ సభకు విచ్చేస్తున్న సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మహిళలు వృద్ధులు యువకులు భారీ ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ మనుమరాలు సోనియా గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా మా వార్డు ఇందిరాగాంధీ పేరు మీద ఉండటంతో ఇక్కడి నుండి ప్రియాంక గాంధీని చూడడం కోసం ఆమె సందేశం వినడం కోసం మహిళలు వృద్ధులు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా అంబేద్కర్ చేరస్తాకు తరలి వెళు న్నాము. ప్రియాంక గాంధీ ఇచ్చే సందేశాన్ని ప్రజలలోకి ఇంటింటా తీసుకువెళ్తామని కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రియాంక గాంధీ సందేశంతో ప్రజలకు మరింత నమ్మకం చేకూరుతుందని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, బందారు అశోక్ వర్ధన్, కరకాల పోచయ్య, గాయపాక స్వామి, బుగ్గ మైసయ్య, గోపే బాబు, భూషపాక మల్లేష్, కొండమడుగు రాము, మహేష్ ,ఓంకార్, నరేష్, పోకల నాగరాజు, నువ్వుల రాజు, తోట మహేందర్ ,పట్నం వేణు, బర్రె సరేందర్ ,మోహన్, శివ ,ప్రభాకర్, మహేందర్, సాయి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రధాని నరేంద్ర మోడీ రోడ్ షోకు సికింద్రాబాద్ నుంచి భారీగా తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు ప్రజలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 27.. ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నగరంలో నిర్వహించిన బిజెపి రోడ్ షోకు సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి ఆధ్వర్యంలో వేలాదిమంది, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. బౌద్ధ నగర్ నుంచి లారీలు, బైకులలో మోదీ రోడ్ షోకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అభ్యర్థి మేకల సారంగపాణి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ భద్రత, లోక కళ్యాణం కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆయన ఉపన్యాసాన్ని వినేందుకు ప్రజలు వేలాదిగా తరలిరావడం బిజెపి గెలుపుకు నిదర్శనం అన్నారు. నరేంద్ర మోడీ పై ఉన్న అభిమానంతో జంట నగరాలతో పాటు వివిధ జిల్లాల నుంచి ఎంతోమంది ప్రజలు మోదీ రోడ్ షోకు తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న పద్మారావు గౌడ్ స్థానిక సమస్యలను పట్టించుకోలేదని, ప్రజలు ఆయనను తీవ్రంగా విమర్శిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టి మోర్చా నాయకులు నందు రాథోడ్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్ షోకు తరలి వెళ్లారు.



## కుర్మేడు కాంగ్రెస్ పార్టీ లోకి వలదల వెల్లువ
### దాదాపు ఖాళీ అయిన బి ఆర్ ఎస్
### వన్ సైడ్ కాంగ్రెస్ గా కుర్మేడుగ్రామం

వార్త మిర్రర్, చింతపల్లి నవంబర్ 27 కాంగ్రెస్ పార్టీలో"కి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది.. చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో వలసల పర్వం వరదల కొనసాగుతుంది. దాదాపు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ కానుంది.ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు సోమవారం కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో, చింతపల్లి మండలం ఎంపిపి కొండూరు భవాని సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఎన్నికల సమయం సమిపిస్తున్న తరుణంలో ఉదయం నుండి గ్రామంలోని ముఖ్య నేతలు, కార్యకర్తలు రాత్రి పది గంటల వరకు వరదలా కాంగ్రెస్ పార్టీ లో కి చేరారు.దాదాపు గ్రామంలో 80శాతం మంది కాంగ్రెస్ గూటికి చేరారు. మండలంలో మా గ్రామం నుండి అత్యధిక మెజార్టీ అందిస్తామని హర్షం వ్యక్తం చేశారు.దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా విజయకేతనం ఎగరడం ఖాయమని అన్నారు.పార్టీ లో చేరినవారు మాజీ జెడ్పిహెచ్ఎస్ చైర్మన్ కుర్మేటి భీమయ్య , కురుమేటి పోచయ్య, కురుమేటి లాలయ్య, కురుమేటి రాములు, పులికాంటి శేషాద్రి,కురుమేటి సాయిలు, కురుమేటి యాదయ్య కురుమేటి యాదగిరి,పులికాంటి రాములు,తో పాటు మరికొందరు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,మాజీ సర్పంచ్ కురుమేడు బజార్ గారు గౌని జంగయ్య గారు పెంటమల్ల జంగయ్య,బుర్రి వెంకటయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య, గౌడ సంఘం అధ్యక్షులు గౌని రవి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఉప్పు శేఖర్,ఈరేటి బ్రహ్మం, కాంగ్రెస్ యువజన నాయకులు చిక్కొండ సాయిరాం ,అయితే పాక సుభాష్, బుర్రి యాదయ్య,కొండ్రెడ్డి రాములు, మునుకుంట్ల వెంకటరెడ్డి,షేక్ గౌస్ పాషా,మమ్మద్ ఇబ్రహీం,చిలువేరు జంగయ్య, పోలమౌనిఅయోధ్య, దండేట్ కార్ నరేష్, మహమ్మద్ ఖలీల్,అనంతుల పవన్, మల్లోజు రాజేష్,గండేటి రమేష్,మహమ్మద్ జాంగిర్,కురుమేటి అభిలాష్,గజ అనిల్,ముద్దం శివ,ముద్దం శేఖర్, గజ నాగరాజు,డీజే చిన్ను,, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే మైనారిటీల అభివృద్ధి కె ఎల్ అర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి

జల్పలీ వార్త మిర్రర్ నవంబర్ 27 : జల్పలీ లో కాంగ్రెస్ అబ్యర్ది కేఎల్ఆర్ కు మద్దతు గా ప్రజలను ఉద్దేశించి రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్రం లో మోడి, రాష్ట్రం లో కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని, వీళ్ళద్దరికి ఎంఐఎం అధినేత జత కట్టారని తెలిపారు. దేశం లో శాంతి, సమానత్వం, అందరికి చదువు, ఆహారం, వైద్యం అందించడమే కాంగ్రెస్ లక్ష్యం అని చెప్పారు. కేఎల్ఆర్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఇంకో వారం రోజులలో ఏర్పాటు చేయబోతుందని, చేసిన వెంటనె ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని తెలిపారు.

## దేవరకొండ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ రవీంద్ర కుమార్ ముఖ్య అనుచరుడు లోచన్ సింగ్ కాంగ్రెస్ చేరికకు రంగం సిద్ధం



దేవరకొండ నవంబర్ 27 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలోని గన్యా నాయక్ తండా చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు లోచన్ సింగ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న అని ఆయన ప్రకటించారు.దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అనుచరుడుగా పేరుగాంచిన లోచన్ సింగ్ గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పాల్గొంటు న్నారు,గతంలో కర్నాటిపల్లి ఎంపీటీసీగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి కొద్దితేడా మెజార్టీతో ఓడిపోయారు. ఎమ్మెల్యే అనుచరుడుగా మంచి పేరున్న లోచన్ సింగ్ సోమ ఆదివారం దేవరకొండ నియోజకవర్గ ముదిగొండ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడు లోచన్ సింగ్.దేవరకొండ పట్టణంలో సోమవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ లో తనకు సముచిత స్థానం కల్పించలేదాని ఆయన అన్నారు. దేవరకొండ నియోజకవర్గన్ని అభివృద్ధి పరచడంలో బీఆర్ఎస్ పార్టీ విఫలమైందని స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించలేరని ఆయన వ్యాఖ్యానించారు. నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకుండా కొన్ని గ్రామాలలో రోడ్లను వేయడంతోనే అభివృద్ధి అని అభిప్రాయపడటం సమంజసం కాదని ఆయన అన్నారు. దేవరకొండ నియోజకవర్గం గిరిజన ప్రాంతాన్ని అప్పటికి ఇప్పటికీ వెనుకబడిన ప్రాంతంగానే మిగిలిపోయింది తప్ప మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన రవీంద్ర కుమార్ అభివృద్ధిపరిచింది ఎక్కడా లేదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాల పట్ల బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం చిన్న చూపు చూసే విధానం నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరుతున్నట్లు ప్రకటించారు. దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిన పనులు తప్ప అధికార బీఆర్ఎస్ అభివృద్ధి చేసిన కార్యక్రమాలు ఎక్కడా లేవని ఆయన తెలియజేశారు. స్థానికంగా ఎమ్మెల్యే దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో దృష్టి కూడా పెట్టలేదని ఇప్పటికీ సంవత్సరాల తరబడి ఉన్న కార్యాలయాలే తప్ప కొత్త కార్యాలయాలు నిర్మించడంలో స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూర్తి గా విఫలమయ్యారని ఆయన పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఎన్నికల్లో బాలు నాయక్ విజయానికి బాసటగా తన వంతు బాధ్యతగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు.




## తార్నాక ఐనోన్ మినిస్ట్రీస్ చర్చ్ ఆధ్వర్యంలో కృపా పండుగలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 27... తార్నాకలోని ఐనోన్ మినిస్ట్రీస్ చర్చ్ ఆధ్వర్యంలో పాస్టర్ విలియం కే రి తార్నాక లోని మర్రి కృష్ణ రెడ్డి హాల్లో కృపా పండుగలను నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో 800 మంది పాస్టర్లు, మరో 200 మంది ప్రజలు ఉచితంగా సేవలు అందుకున్నారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ విలియం కేరి మాట్లాడుతూ పాస్టర్లు ప్రజలను ధైర్యపరిచి సమాజ సేవకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జంట నగరాల నుంచి పలువురు పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేసే మంచిరెడ్డి కిషన్ రెడ్డికే మళ్ళీ పట్టం కట్టాలి
### యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
### వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరిన 20 మంది యువకులు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 27 నియో జకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు 20 మంది ఎంపీటీసీ బందే రవికిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు గతంలో ఏమాత్రం పట్టిం పట్టించుకోకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకుందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని కార్యకర్తలకు సూచించారు.

## రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట జిల్లాలో 144 సెక్షన్ అమలు

### పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 27సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు తేదీ 30-11-2023 నాడు ఉన్నందున,సిద్దిపేట జిల్లా పరిధిలో ఎన్నికలు జరిగే గ్రామాలలో పట్టణాలలో, మండలాలలో,పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా . ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తేదీ: 28-11-2023 సాయంత్రం 5 గంటల నుండి తేదీ: 01-12-2023 సాయంత్రం 5 గంటల వరకూ 144 సి.ఆర్.పి.సి సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసినారు.ఎన్నికల కేంద్రాల వద్ద గ్రామాలలో, పట్టణాలలో జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో వుంటుందని తెలిపారు.ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు.పార్టీ జెండాలు పార్టీ గుర్తులు ప్లే కార్డ్స్ ధరించవద్దు ప్రదర్శించవద్దు.మైకులు లౌడ్ స్పీకర్లు వాడరాదు పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాల్ని తప్పకుండపాటించాలి. ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు,టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. సిద్ధిపేట పోలీసు కమిషనర్ శ్వేతా తెలిపారు.



చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 27ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతపల్లి మండలం ఉమ్మంతాలపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను ఓట్లు అభ్యర్థించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి రమావత్ శ్యామలరవీంద్ర కుమార్, మహిళా బిఆర్ఎస్ కార్యకర్తలు.



## బీఆర్ ఎస్ - కాంగ్రెస్ దొందు దొందే

### తెలంగాణలో బిజెపి వస్తేనే

### రజాకార్ల రాజ్యం అంతం అవుతుంది

### దయానంద్ గౌడ్ 20 వేల ఓట్ల మెజారితో విజయం సాధించబోతున్నాడు

### అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 27సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ భారీ బైక్ ర్యాలీ - రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అస్సాం ముఖ్యమంత్రివర్యులు హిమంత బిశ్వశర్మ హాజరయ్యారు.హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ కాంగ్రెస్ బీఆరెస్ ఐ లవ్యూ ఐలవ్యూ అనుకుంటూ తిరుగుతున్నారని, ఫార్మ్ హౌస్ ముఖ్యమంత్రి కి పాలన చేతకాక తెలంగాణను భ్రష్టు పట్టించాడని, మొత్తం కమీషన్ల పైన, పర్సెంటేజీల పైన దృష్టి పెట్టి మొత్తం తెలంగాణను అప్పుల కుప్పగా మార్చాడని అన్నారు. ఇక్కడ బిజెపి సర్కార్ ఏర్పాటయ్యాక ఒవైసీ దాదాగిరి నడవదని, పూర్తి స్థాయిలో వారి ఆగడాల్ని అడ్డుకుంటామని అన్నారు. కేసీఆర్ ఒవైసీ ప్రాణమిత్రులని, ఒవైసీ, కేసీఆర్, కాంగ్రెస్ కలిసి తెలంగాణ దోచుకునేందుకు సిద్ధమయ్యారని అన్నారు. రాహుల్ గాంధి గ్యారంటీలను వాళ్ళ తల్లి కూడా నమ్మదని, వల్ల గ్యారెంటీలకు అసలు గ్యారెంటీ ఏంటని అడిగారు. కాంగ్రెస్ వాళ్లు గ్యారెంటిల పేరుతో అబద్ధపు హామీలను ప్రచారం చేస్తున్నారని, మోడీ వస్తే సంక్షేమ రాజ్యం వస్తుందన్నారు. తెలంగాణలో మెకేది రాజ్యం వస్తేనే రజాకార్ల రాజ్యం అంతం అవుతుందన్నారు. ఇప్పుడు మనం ఎవరికి ఓటు వేయాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఇప్పుడు మనం బిజెపికి ఓటు వేస్తేనే తెలంగాణ సుభిక్షం, సస్య శ్యామలమవు తుందన్నారు.మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ. దేశంలో హిమంత బిశ్వశర్మ ఎక్కడ అడుగుపెడితే అక్కడ బిజెపి గెలుస్తుందని, ఇది ఇబ్రహీంపట్నం బిజెపికి శు భసూచకమని, ఇక్కడ ఖచ్చితంగా బీజేపీనే గెలుస్తుందన్నారు. అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసం బిజెపి పనిచేసింది కాబట్టే మేము ఓట్లు అడగటానికి వచ్చామని, బంగారు తెలంగాణ చేస్తానన్న సీఎం బార్ల తెలంగాణ చేశాడని, మళ్ళీ ఇప్పుడు ఓట్ల కోసం కొత్త మోసపూరిత పథకాలతో ప్రలోభపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఇంట్లో ఇద్దరు పిల్లలంటే వాళ్ళను చదువులు చదివించాలంటే భయపడే పరిస్థితులు వచ్చాయని, ఇటువంటి దీనస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని విమర్శించారు. మీరు రెండు వేల రూపాయలు చూస్తున్నారు, కానీ ఒక్కసారి ఆగమైపోయే మన పిల్లల జీవితాల్ని చూడండి, ఎంత దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో నడుస్తుందో తెలుస్తుందన్నారు. కాంగ్రెసుకు ఓటు వేస్తే మళ్ళీ రాబందుల పాలన వస్తుందని, పైరవీల పాలన, కబ్జాల పాలన వస్తుందన్నారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## బీఆర్ఎస్ అభ్యర్థి బీఎల్ఆర్ గెలుపు కోసం ఎర్రగుంట లో విస్తృత ప్రచారం నిర్వహించిన అనిల్ సర్వదే

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 27.. బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం తెలంగాణ ట్రేడ్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అనిల్ సర్వదే నాయకులు కార్యకర్తలతో కలిసి ఓయూ క్యాంపులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. క్యాంపులలో అదేవిధంగా ఎర్రకుంట లోని ఇంటింటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు అందజేస్తూ బి ఎల్ ఆర్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా నాయకుడు నిత్యం ప్రజాసేవకు అంకితమయ్యే బిఎల్ఆర్ ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి జంగం అశోక్, ఓటరు ఇంచార్జి రాజు ,విజయపతి, వాసు,మహేష్,మల్లేష్,యాదగిరి,దీపక్ భారతమ్మ,పద్మ తో పాటు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా భోగా ఓదేలు. ప్రధాన కార్యదర్శిగా పాపారావు ఎన్నిక





మణుగూరు,వార్త మిర్రర్, నవంబర్ 27 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం రి నెం:45/2022 ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా మణుగూరులో సోమవారం ఎన్నుకున్నారు.పినపాక నియోజకవర్గ అధ్యక్షులుగా భోగా ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా పులిపాటి పాపరావు, ఉపాధ్యక్షుడు పోదిల్ల సుబ్బారావు, ట్రెజరర్ గా దొనికెన ప్రేమ్ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ కమిటీ సంవత్సరం పాటు ఉంటుందని నూతన అధ్యక్షుడు భోగా ఓదేలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఓదేలు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గం ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికీ రుణపడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. తారతమ్యం లేకుండా అందరిని తన కుటుంబ సభ్యులు లాగా ఆదరిస్తానని హామీ ఇచ్చారు. అందరిని కలుపుకొని సంఘాన్ని నడిపిస్తానని ఈ సందర్భంగా ఆయన మాట ఇచ్చారు. విలేకరులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



## శ్రీ భక్త మార్కండే దేవాలయంలో అంగరంగ వైభవంగా తులసి దేవి కళ్యాణం కార్తీక దీపోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27 రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని తులసి దేవి కళ్యాణం కార్తీక దీపోత్సవం పూజారి నరేష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, కృష్ణంపేట గ్రామ ప్రజలు యువతీ యువకులు దర్శించుకొని కళ్యాణంలో పాల్గొన్నారు. ముఖ్యంగా స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో దీపాలను వెలిగించారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి కార్యవర్గం అధ్యక్షులు భోగ సంతోష్, ఆడెపు శివప్రసాద్, ఆడెపుసంజీవ్, గాజంగి శ్రీనివాస్, గాజంగి ఆనంద్, సభ్యులు ఆడెపుశంకరయ్య ,పుట్టవత్తిని గంగాధర్, ఆడెపు బుపేందర్, సల్ల వేణుగౌడ్, భోగ హరికృష్ణ, మల్క విజయేంద్రప్రసాద్, ముల్క నవీన్, భీమనాతి మురళి, ముఖేష్ భోగ నీరజ్ కట్టెకోల మల్లయ్య, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## రాయికల్ మండలంలో గడపగడపకు ప్రచారం చేసిన బిజెపి అభ్యర్థి డా భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 27 రాయికల్ మండలం సింగరావుపేట, కూర్మపల్లె గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన డా.బోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నవేని వేణు,భూత్ అధ్యక్షులు లక్ష్మణ్,మల్లేష్,ఉప సర్పంచ్ మల్లేష్, ఎస్సీ మోర్చా సెక్రెటరీ సతీష్,వైస్ ప్రెసిడెంట్ రాజేందర్,సింగరావుపేట జెనరల్ సెక్రెటరీ రాజారెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజశేఖర్ గౌడ్,శంకర్,సుజాత,సంజన, సమృత, మండల పదాధికారులు,బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు



## ఐ టి బి పి పోర్స్ తో కవాతు నిర్వహించిన ఎస్సై రవి

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల లో ఎన్నికల నేపథ్యంలో ఐ టి బి పి పోర్స్ తో కవాతు నిర్వహించిన ఎస్సై రవి, సిబ్బంది కవాతులో పాల్గొనడం జరిగింది చిట్యాలలో జిల్లా ఎస్పీ కే. అపూర్వరావు ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని చిట్యాల పట్టణ కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన నార్కెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి మహేష్, చిట్యాల ఎస్ఐ ఈ. రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు



## కథలాపూర్ మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించిన పోలీసులు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధిజగిత్యాల జిల్లాకథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక దళాలతో కవాతు ను పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఈ ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో యస్ ఐ. కిరణ్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్.బి నగర్ లో సుధీర్ రెడ్డి "హైట్రిక్" విజయం సాధిస్తే సంక్షేమం పేరుతో ప్రతి ఇంటికి లక్షన్నర చేతికి వస్తుంది

### చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ఐటిపాముల విజయ్ కుమార్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎల్. బి నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి విజయం సాధిస్తే కెసిఆర్ సంక్షేమ పథకాలతో పేద ప్రజలందరికీ"ఆరోగ్యశ్రీ పెంపు, జీవిత బీమా తో ఒక్కో కుటుంబానికి ఏటా అందనున్న నగదు సాయం నెలకు రూ. 5 వేలు ఇచ్చి ముసలోళ్లకు కేసీఆర్ 'ఆసరా' అవుతరు..నెలకు రూ.3 వేలు ఇచ్చి మనింటి ఆడబిడ్డను 'సౌభాగ్యలక్ష్మి'ని చేస్తరు..ప్రతి ఇంటికీ సన్నబియ్యం ఇచ్చి 'అన్నపూర్ణ'గామారుతడు..ఎకరానికి ఏడాదికీ రూ.16 వేలు ఇచ్చి 'రైతుబంధు'వు అయితడు..రూ.400 రూపాయలకే 'గ్యాస్ సిలిండర్' ఇంటికొస్తది..మొత్తానికి ఏడాదికి అక్షరాలా లక్షన్నర మీ చేతికొస్తది..ముచ్చటగా మూడోసారి కెసిఆర్ అధికారంలోకి వచ్చాక మరోసారి ప్రతి ఇంటికీ భరోసాగా నిలువనున్నారు సీఎం కేసీఆర్. 'కేసీఆర్ భరోసా' పేరిట విడుదలైన మ్యానిఫెస్టో అమలైతే ప్రతి కుటుంబానికీ సగటున ఏటా అక్షరాలా లక్షన్నర రూపాయల ఆర్థిక సాయం నేరుగా అందనున్నది. ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, కేసీఆర్ జీవిత బీమా వంటి హామీలు వీటికి అదనం. గత మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను 90 శాతానికిపైగా అమలు చేసి, మ్యానిఫెస్టోలో పెట్టని అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు ఇక" ఆగం కావడం ఎందుకు.! ఆలోచించు కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు చేనేత రాష్ట్ర ఐక్యవేదిక కార్యదర్శి ఐటిపాముల విజయకుమార్

## బి ఆర్ ఎస్ కి పరాభవం - రేగాకి కలవరం : గొడిశాల రామనాథం.

### ఎన్నికల క్షేత్రంలో ఓటమి భయంతో కలవరపడుతున్న రేగా.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 27(వార్త మిర్రర్):హుజురాబాద్,మునుగోడు ఎన్నికలలో జరిగిన విధంగా పినపాక నియోజకవర్గంలో కూడా ఓటర్లని ప్రలోభ పెట్టి, మభ్యపెట్టి, భయపెట్టి ఎన్నికల బరిలో దిగిన బిఆర్ఎస్ పార్టీ అదే ఎత్తుగడలను రేగా కాంతారావు అమలు చేస్తున్నాడు. ఇసుక దందాలు, భూకబ్జాలు చేసిన డబ్బుతో, అధికారం మదంతో విర్రవీగుతున్న రేగా కాంతారావు కన్ను మిన్ను కానకుండా నియోజకవర్గంలో డబ్బు మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్నాడని గొడిశాల రామనాథం ఆరోపించారు.మండలంలో ఆయన అనుచరులందరూ ఒక ఎమ్మెల్యేగా ఫీల్ అవుతూ ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎంత డబ్బు వెదజల్లిన, ఓటర్లని ప్రలోభ పెట్టిన వారు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, ఈ దెబ్బతో బిఆర్ఎస్ ని, రేగా కాంతారావుని పాతాళంలో తొక్కడమే లక్ష్యంగా కార్యకర్తలు పోలింగ్ కేంద్రాలలో తమ ఓటుతో సమాధానం చెప్పనున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు ప్రజల్లో మంచి స్పందన లభించిందని ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే, ప్రకటించిన విధంగా ప్రతి ఒక్క హామీని అమలు చేయడం జరుగుతుందని రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన ఆరు పథకాలు వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు.



## జర్నలిస్టులపై దాడుల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం : ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్

### జర్నలిస్టులపై దాడులు చేస్తే కఠిన చర్యలు

### వృత్తి పరంగా ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన పనిలేదు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 27(వార్త మిర్రర్)వర్కింగ్ జర్నలిస్టులకు, పాత్రికేయులను తిట్టిన, బెదిరించిన లేదా కొట్టిన 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష లేదా 50 వేల రూపాయల జరిమానకు శిక్షార్హులు అవుతారని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బయ్యారం క్రాస్ రోడ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాయాలని, వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని జర్నలిస్టులపై దాడులకు దిగితే చట్టపరంగా ఎదుర్కొంటామని అన్నారు.ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని, దీనివల్ల రాజకీయ నాయకుల నుంచి ,అక్రమ వ్యాపారస్తుల నుంచి రక్షణ ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గొడిశాల చంద్రం, ప్రధాన కార్యదర్శి నిట్టా వెంకటేశ్వర్లు, కోశాధికారి కన్నె రమేష్, గొడిశాల యోగి,తోకల శంకర్, ప్రెస్ క్లబ్ సభ్యులు అండెం.యాకన్న , కొంపెల్లి మల్లేష్ , నగేష్ , గుమస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి నవంబర్ 27 వార్త మిర్రర్:దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక మండల కేంద్రంలో పాత ఊరిలోని ఆంజనేయస్వామి గుడిలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ర్యాలీ తీస్తూ టపాకాయలు పేలుస్తూ కోలాహాటలతో నృత్యం చేస్తూ పర్యటించారు.అనంతరం స్థానిక చౌరస్తాలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మొట్టమొదటి సంతకం రైతు రుణమాఫీ పైనే ఉంటుందని,ఒక ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినంక ఆ పరిస్థితి ఉండకుండా ఇంట్లో ఇద్దరు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉంటే ముగ్గురు వృద్ధులకు ఇచ్చే విధంగా కృషి చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్లు ఇస్తామని అలాగే నవంబర్ 30 వ తారీఖున నిర్వహించబోయే ఎలక్షన్లలో తమ పార్టీకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టే వరకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పని చేసి దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,పిఏస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్కూరు వేమన్ రెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్ బోడిగే శంకర్ గౌడ్ నాయిని మాధవరెడ్డి, నాయిని ప్రభాకర్ రెడ్డి బూడిద మల్లేష్ వరికుప్పల శ్రీనివాస్ తోటపల్లి వెంకటయ్య కేతావత్ పాండు వస్కుల బక్కులు అందుగు ల లింగయ్య పెద్ది శెట్టి సుధాకర్ అందుగుల ముత్యాలు తిరందాస్ మహేష్ కోట్ల జగదీష్ అందుగుల జానయ్య సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తిలో గాదరి కిషోర్ కుమార్ “హ్యాట్రిక్” విజయం ఖాయం ...

**తుంగతుర్తి లో సంక్షేమం పేరుతో ప్రతి ఇంటికి లక్షన్నర చేతికి వస్తుంది**

**ఆగం కావద్దు ఆలోచించి కారుకు ఓటు గుద్దు.!**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గాదరి కిషోర్ కుమార్ ముచ్చటగా మూడవసారి విజయం సాధిస్తే కెసిఆర్ సంక్షేమ పథకాలతో పేద ప్రజలందరికీ”ఆరోగ్యశ్రీ పెంపు, జీవిత బీమా అదనంఒక్కో కుటుంబానికి ఏటా అందనున్న నగదు సాయం ఇదీనెలకు రూ. 5 వేలు ఇచ్చి ముసలోళ్లకు కేసీఆర్ ‘ఆసరా’ అవుతరు..నెలకు రూ.3 వేలు ఇచ్చి మనింటి ఆడబిడ్డను ‘సౌభాగ్యలక్ష్మి’ని చేస్తరు..ప్రతి ఇంటికీ సన్నబియ్యం ఇచ్చి ‘అన్నపూర్ణ’గామారుతడు..ఎకరానికి ఏడాదికీ రూ.16 వేలు ఇచ్చి ‘రైతుబంధు’వు అయితడు.. రూ.400 రూపాయలకే ‘గ్యాస్ సిలిండర్’ ఇంటికొస్తది..మొత్తానికి ఏడాదికి అక్షరాలా లక్షన్నర మీ చేతికొస్తది..ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చాక మరోసారి ప్రతి ఇంటికీ భరోసాగా నిలువనున్నారు సీఎం కేసీఆర్. ‘కేసీఆర్ భరోసా’ పేరిట విడుదలైన మ్యానిఫెస్టో అమలైతే ప్రతి కుటుంబానికీ సగటున ఏటా అక్షరాలా లక్షన్నర రూపాయల ఆర్థిక సాయం నేరుగా అందనున్నది. ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, కేసీఆర్ జీవిత బీమా వంటి హామీలు వీటికి అదనం. గత మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను 90 శాతానికిపైగా అమలు చేసి, మ్యానిఫెస్టోలో పెట్టని అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు ఇక” ఆగం కావడం ఎందుకు.! ఆలోచించు కారు గుర్తుకు ఓటు గుద్దు





## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తుంగతుర్తి మండల కేంద్రంలో తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ల వెంకట్ రాములు మరియు తుంగతుర్తి గ్రామ వార్డు మెంబర్ మద్దెల సరిత,అన్నారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు మరియు మోత్కూరు మున్సిపల్ 6వ వార్డుకి చెందిన కాంగ్రెస్ నాయకులు కందుకూరి నర్సయ్య, బీఎస్పీ మున్సిపల్ అధ్యక్షులు గజ్జెల్లి యాదగిరి, కందుకూరి సాయిలు, పందుల నరేష్, కొంపల్లి యశోబ్ వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి చేరడం జరిగింది. నూతనంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

## గంభీర్పూర్ లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 27 : జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో సోమవారం రోజున మాజీ ఎంపీ, ప్రస్తుత ప్రణాళిక సంఘము ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ గడప గడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ 3 గంటలు ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో 24 గంటలు ఇచ్చే బి ఆర్ యస్ ప్రభుత్వం కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. అలాగే మూడవ సారి ముఖ్యమంత్రి గా కెసిఆర్ ను గెలిపించాలని అప్పుడే మనకు సంక్షేమ పథకాలు కార్యరూపం దార్చగలవని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఏ ఎంసీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వరావు, ఎంపీపీ జవ్వాజి రేవతి,గ్రామ సర్పంచ్ పోతు సిందూజ-రాజశేఖర్, ఎన్నమనేని సాగర్ రావు, కాల్వ సత్యనారాయణ,నస్కూరి భాస్కర్, గండి తిరుపతి, బద్రి,కృష్ణహరి, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉన్నా పార్టీకి కాదు పార్టీకి విధేయుడను.!

### యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని స్థానాలను కైవసం చేసుకుంటాం.!

#### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిలమెట్ల శ్రీహరి

నల్గొండ వార్త మిర్రర్ ప్రతినిధి : వార్త మిర్రర్ టీవీ ఇంటర్వ్యూలో యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిలమెట్ల శ్రీహరి నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్ తో ముఖాముఖి లో శ్రీహరి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు సికిల మెట్ల శ్రీహరి మొన్న జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు ఎంతగానో కృషి చేశానని ఈ ఎన్నికల్లో చిన్న చిన్న కారణాల వల్ల కొందరి స్వార్థపూరిత కుట్రల వల్ల ఎమ్మెల్యే అభ్యర్థికి నాకు సమన్వయ లోపంతో చారానికి దూరంగా ఉన్నానే కానీ పార్టీకి కాదు అని తెలిపారు కేసీఆర్ ఎన్నికల సమయంలో అసంతృప్తిగా ఉన్న నాయకులను కార్యకర్తలను సమన్వయం పరుచుకొని ఎన్నికల్లో ముందుకు సాగాలని పార్టీ అధినాయకత్వం పదే పదే చెప్పిన కెసిఆర్ పిలుపును అమలుపరచలేక ఎంతోమంది పార్టీని వీడవచ్చు పార్టీకి దూరంగా ఉండొచ్చు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉన్నాను కానీ పార్టీకి దూరంగా లేను పార్టీకి విధేయుడునని తెలిపారు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా నా సేవలను యాదాద్రి జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థులకు గెలుపుకు నా వంతు కృషి చేస్తున్నానని తెలిపారు కార్యకర్తలు ఎవరైనా అభ్యర్థిపై అసంతృప్తిగా ఉన్న కారు గుర్తు కెసిఆర్ దని మర్చిపోవద్దని తెలిపారు సికిలమెట్ల శ్రీహరి

# భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం



## ఇంటింటి ప్రచారంలో ధర్మారెడ్డి పల్లి కాంగ్రెస్ నాయకులు

పోచంపల్లి,వార్త మిర్రర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పోచంపల్లి మండల ధర్మారెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించరు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఓటర్ల నుండి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, కొత్త రేషన్ కార్డులు, పించన్లు, పక్కా ఇండ్లు ఏవి కూడా ప్రజలకు అందలేదని గుర్తు చేశారు. ప్రజలు జీవన పరిస్థితి బీఆర్ఎస్ పాలనలో మరింత దిగజారిందని అన్నారు. పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని అందుకు ప్రజలంతా ఆలోచించి చెయ్యి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు- కొమిరె విజయ్, కనక బోయిన మీనయ్య, గుడు గుంట్ల శివ, ఆమనగంటి దేవరాజు, ఆమనగంటి చిన్న శంకర్, ఆమనగంటి పెద్ద శంకర్, ఆమనగంటి మల్లేష్, వెంకటేష్, గంగాపురం జంగయ్య, కాటేపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి సర్పంచ్ - సామ రవీందర్ రెడ్డి

పోచంపల్లి, వార్త మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా ధర్మారెడ్డి పల్లి గ్రామంలో సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేయాలని బ్యాలెట్ నమునాను ఓటర్లలో చూపిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప సర్పంచ్ సుర్వి కాటంరాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కాసుల సత్తయ్య, ఆమనగంటి బాలరాజు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, కోటపల్లి బచ్చయ్య, మాదుగుల హరిబాబు, ఆమనగంటి శేఖర్, యూత్ అధ్యక్షులు కనక బోయిన లింగస్వామి, కొమిరె కిరణ్, బిజిలి పరమేష్, ఆమనగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## తాండ్రియాల గ్రామంలో గడప గడప కు ప్రచారంలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమా

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 27 : జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో సోమవారం రోజున మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమా గడప గడప కు ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ప్రతి ఒక్క మహిళను ఆప్యాయంగా పలుకరిస్తూ వేములవాడ బి ఆర్ యస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహా రావు ను కారు గుర్తుపైన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్తించారు.అలాగే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్ రావు,పాక్స్ డైరెక్టర్ సురకంటి విజయ,ఏ ఎంసీ. డైరెక్టర్ రాచమడుగు గంగా రావు,గ్రామ శాఖ అధ్యక్షులు బాల్క సంజీవ్,మాజీ సర్పంచ్ దయ్యాలా నాగ మల్లేష్, పానుగంటి సాగర్, అల్లూరి శేఖర్ రెడ్డి, జీరా అజయ్,మంచాల మహేష్, రాచమడుగు రంజిత్ రావు,ఎండి. ఇక్బాల్,పానుగంటి రాజు,చిలుముల గంగారాం, గంగరాజాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరామ-రాజ్యమా బిఆర్ఎస్ దోపిడీ రాజ్యమా ఆలోచించండి

### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



నకిరేకల్ వార్త మిర్రర్: నకిరేకల్ నియోజకవర్గం పలు మండలాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం మరియు ముఖ్యఅతిథిగా ప్రచారంలో పాల్గొన్న పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కట్టంగూరు మండలం ముత్యాలమ్మ గూడెం, నార్కట్పల్లి మండల%శీ%, చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం, రామన్నపేట మండలం సిరి పురం, వెల్లంకి గ్రామాలో కాంగ్రెస్ ప్రచారం నిర్వహించడం జరిగింది అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో భాగంగా ప్రచారాన్ని విచ్చేసిన మాకు ఇంత ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఈ ఎన్నికలు ధర్మం - అధర్మం వైపు జరుగుతున్నాయి ఇందిరామరాజ్యం కావలనా ఈ బిఆర్ఎస్ దోపిడీ రాజ్యం కావలనా ఆలోచించండి బిఆర్ఎస్ పార్టీ మాయ మాటలు చెప్పి రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యాడు కేసిఆర్ కేవలం డబ్బు నమ్ముకొని రాజకీయం చేస్తున్న కేసిఆర్ డబ్బులు ఒక దిక్కు ప్రజా బలం ఒక్క దిక్కు ఈ 9 సంవత్సరంలో రేషన్ కార్డులు, పింఛన్లు లేవు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసింది కాంగ్రెస్ పార్టీ నే ధరణి ని అడ్డుపెట్టుకొని వేల కోట్లు దోపిడీ చేసింది బిఆర్ఎస్ పార్టీ కోమటిరెడ్డి బ్రదర్స్, నా ఆశీస్సులు ఈ నియెజకవర్గం పైన ఎల్లప్పుడూ ఉంటాయి 50 వేల మైజారిటితో వీరేశం గారిని గెలిపించవాలసిందిగా కోరుతూ, తప్పకుండా మీ నియోజకవర్గం ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాంముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, కట్టంగూర్ యంపిపి జెల్లా ముత్తిలింగం, కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ యంపిపి రెడ్డిపల్లి సాగర్, సీనియర్ నాయకులు పుసాల వెంకన్న, స్థానిక సర్పంచ్ సుంకరబోయిన వెంకన్న, ఉప సర్పంచ్ లింగస్వామి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, గుడిపాటి లక్ష్మీ నరసింహ , కాటం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038